వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 22 ఫిబ్రవరి 2025

రైతులు, వ్యాపారులతో సబ్‌కలెక్టర్, ఎమ్మెల్యేలు బేటి

మదనపల్లె, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, సబ్‌కలెక్టర్‌లు

మదనపల్లె వ్యవసాయ టమోటా మార్కెట్‌లో శుక్రవారం రైతులు, వ్యాపారులతో సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్, ఎమ్మెల్యే షాజహాన్‌బాషాలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం టమోటా ధరలు కనిష్టంగా రూ.6నుంచి 10ల వరకు దరలు పలుకుతున్నాయన్నారు. దీని వల్ల రైతులకు గిట్టుబాటు లభించడం లేదన్నారు. రైతులకు 25కిలోల క్రేట్ రూ.300నుంచి 350ల వరకు ధరలు కల్పించేలా అధికారులు చర్యలు తీసుకుంటారని తెలిపారు. ప్రస్తుతం మార్కెట్‌కు 60నుంచి 70మెట్రిక్ టన్నులు కాయలు విక్రయానికి వస్తున్నాయని తెలిపారు. భవిష్యత్తులో టమోటాలు అధికంగా వస్తే తీసుకోవాల్సిన చర్యలపై మార్కెటింగ్ ఏడితో ఎమ్మెల్యే చర్చించారు. ఈ సమావేశంలో హార్టికల్చర్ అధికారి ఈశ్వర్‌ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు మల్లికార్జునస్వామి విగ్రహ ప్రతిష్ట

రామసముద్రం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :

విగ్రహ ప్రతిష్ట చేయనున్న శివాలయం

మండలంలోని మానేవారిపల్లె గ్రామ పంచాయితీ మానేవారిపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీమల్లికార్జునస్వామి ఆలయం ప్రారంభం విగ్రహ ప్రతిష్టలకు సర్వం సిద్ధం చేశారు. ఆలయ ప్రాంగణాన్ని నేత్ర పర్వంగా ముస్తాబు చేశారు. గత కొన్ని రోజులుగా యాగశాలలో వేద పండితల ఆధ్వర్యంలో వివిధ హోమాలు, విగ్రహాలకు వివేష పూజలు చేశారు. కుంభాభిషేకాలు, అన్న సమారాధనకు ఏర్పాటు చేసినట్లు ఆలయ నిర్వాహకులు, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు తెలిపారు.

ప్రభుత్వ భూముల్లో 'దొంగలు' పడ్డారు

పక్కా మోసం...అక్రమంగా రిజిస్ట్రేషన్

రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అధికారులు అక్రమాలకు సహకారం

'వార్త' చేతిలో పక్కా ఆధారాలు

రూ.10కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమి దోపిడి

రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:

దొంగలు దొంగలు కలిసి ఊర్లను పంచుకున్నట్లు అక్రమార్కులు ప్రభుత భూమిని దోచుకున్నారు. తప్పుడు పత్రాలతో పక్కా మోసానికి పాల్పడ్డారు. రెవెన్యూ అధికారులు, రిజిస్ట్రేషన్ అధికారులు అక్రమాలకు సహకరించారు. కొందరు ప్రభుత్వ అధికారులు అక్రమాలకు జై కొట్టడంతో గత వైకాపా హయాంలో సుమారు 10కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమి అక్రమ మార్గాల్లో రిజిష్టర్ చేశారు. 'వార్త' వెలుగులోనికి తెచ్చిన ప్రభుత్వ "భూమేనా..అమ్మేయ్" వార్తకు స్పందించిన కలెక్టర్ వత్తలూరు రోడ్డులో అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన విశయం తెలిసిందే. ఈ వత్తలూరు రోడ్డులోనే రెవెన్యూ అధికారులకు తెలియని అసలు విశయం ఏమిటంటే పక్కాగా ప్రభుత్వ భూములను రిజిస్ట్రేషన్ కూడా చేసుకున్నారు. ఈ ఆధారాలు 'వార్త' చేతికి చిక్కాయి. వత్తలూరు రోడ్డులో ప్రభుత్వ భూమి అక్రమార్కుల చేతికి ఎలా చిక్కిందో 'వార్త' అందిస్తున్న పరిశోధనాత్మక కథనం ఇది... రాజంపేట పట్టణానికి రెండు కిలోమీటర్ల దూరంలోనే ఎన్టీఆర్ కాలనీ ఉంది. ఎన్టీఆర్ కాలనీ పక్కనే కొమ్మివారి పల్లె దళిత వాడ ఉంది. ఇది వత్తలూరు రోడ్డులో ఉంది. ప్రస్తుతం అక్రమార్కులు రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రభుత్వ భూమి త్వరలో ప్రారంభంకానున్న కడప-రేణిగుంట గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేకి కేవలం 100మీటర్ల దూరంలోనే ఈ భూమి ఉంది. అందుకే ఈ భూమిపై వైసీపీ హయాంలో కొందరు నేతల కన్ను పడింది. ముఖ్య నేతల అండ చూసుకొని ఇష్టారాజ్యంగా అమ్ముకున్నారు. అధికారులు లక్షల రూపాయల ముడుపులు దండుకొని బరితెగించి అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగేందుకు నిస్సిగ్గుగా సహకరించారు. ఫలితంగానే సర్వే నెంబర్ 1584లో 4.4ఎకరాల ప్రభుత్వ భూమిని చాలా వరకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ప్రస్తుతం ఆక్రమణకు గురైన వత్తలూరు రోడ్డులోని భూమి పక్కనే మిట్టమీదపల్లె గ్రామ పొలం కూడ ఉంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని అక్రమార్కులు ప్రతి డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ లోనూ షెడ్యూల్‌లో మిట్టమీదపల్లె గ్రామ పొలం కొమ్మివారి పల్లె అరుంధతీ వాడ ఏరియాకు చెందిన స్థలం అని సర్వే నెంబర్ 1077/3లో ఎక్కువ రిజిస్ట్రేషన్‌లు చేసుకున్నారు. వైకాపాకు చెందిన గొంటు మణి, ఓ జడ్పీటీసీ మరి కొందరు రిజిస్ట్రేషన్ చేశారు. రాజంపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో 2017 నుంచి 2024సంవత్సరం వరకు అక్రమంగా రిజిస్ట్రేషన్‌లు చేసినట్లు బయటపడింది. ప్రధానంగా 2020లో 2076, 2077, 2539, 2540, 2072, 2073, 3536, 3537, 3538, 3539, 3540, 3541, 2075, 3617, 3535, 2074, 197, 196, 2017లో 97, 98 డాక్యుమెంట్లు, 2022లో డాక్యుమెంట్ నంబర్ 2649, 195, 652, 3834, 198, 2023లో 1411, 1412, 1413 డాక్యుమెంట్లకు సంబంధించి పక్కా పట్టా భూములు కాగా అనుభవ పత్రాలను ఇచ్చి మరొకరు రిజిస్ట్రేషన్ చేసుకునేలా చేశారు. అలాగే 2024లో 5260, 5261 పక్కా పట్టా భూమి కాగా దీనికి కూడ అక్రమ పద్ధతుల్లో అనుభవ పత్రం జారీ చేసి అక్రమ రిజిస్ట్రేషన్‌కు సహకరించారు. దీన్ని బట్టి చూస్తే ప్రభుత్వ భూముల్లో ఎంత దారుణంగా అక్రమాలు జరిగాయో స్పష్టం అవుతోంది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఈ అక్రమాలపై ఏ స్థాయిలో స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

వార్త పరిశోధన

ఆక్రమిత భూముల బండారం బయట పడిందనా భయం?

అమర్నాథ్‌రెడ్డిపై విరుచుకుపడ్డ జగన్మోహన్ రాజు

రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

రాజంపేటకు జిల్లా పోయినప్పుడు, మదనపల్లెకు మెడికల్ కాలేజ్ తరలి పోయినప్పుడు నోరు మెదప లేదే, ప్రభుత్వ భూములను ఆక్రమించినవి కుల్చివేస్తే ఉలుకెందుకు అని ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డిపై తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు చమర్తిజగన్మోహన్ రాజు విరుచుకుపడ్డారు. దళితులను అడ్డం పెట్టుకొని దోచుకున్నది ఎవరో రాజంపేట ప్రజలకు తెలుసు అని స్పష్టం చేశారు. రాజంపేట కుటుంబ సభ్యులు బినామీ పేర్లతో దోచుకున్న ప్రతి భూమి ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని పేర్కొన్నారు. రాజంపేటకు అన్యాయం జరిగినపుడు, అన్నమయ్య డ్యాం తెగి పోయి అనేక ప్రాణాలు పోయినా, ప్రాజెక్టు నిర్మించకపోయినా ఇప్పటికీ అనేక మంది గూడు లేక ఇబ్బంది పడుతున్న లేవని ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి నోరు ఆయన బినామీలు చట్ట విరుద్ధంగా నిర్మించిన నిర్మాణాలను అధికారులు తొలగిస్తే ఎక్కడ లేని బాధ ఎందుకు కలుగుతుందో అందరికీ తెలుసు అన్నారు. ఆకేపాటికి రాజంపేట నియోజకవర్గ ప్రజల కంటే అక్రమ ఆస్తులే ముఖ్యమని స్పష్టంగా అర్థమవుతుందని ధ్వజమెత్తారు. శుక్రవారం టిడిపి పార్లమెంట్ క్యాంప్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దళితులను అడ్డం పెట్టుకొని రాజకీయంగా ఎదగడం, వారి పేరుతో ప్రభుత్వ భూములను దోచేయడం ఆకేపాటి సోదరులకు, వైకాపా నాయకులకు తెలిసినంతగా మాకు తెలియదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ భూములు అక్రమ నిర్మాణాలను తొలగిస్తే ఎక్కడలేని ఆవేదన ఎమ్మెల్యేకి వస్తుందని, మరి జిల్లా కేంద్రం విషయంలో, మెడికల్ కాలేజీ విషయంలో, అన్నమయ్య డ్యాం విషయంలో మరి ఎందుకు ఇంత ఆవేదన చెందలేదో జవాబు చెప్పాలని ప్రశ్నించారు. రాజంపేట అభివృద్ధిలో వెనుకబడి ఉన్నా ఆకేపాటి వారు మాత్రం అభివృద్ధిలో వారి అధ్యక్షునితో పోటీపడుతున్నారని విమర్శించారు. అతి త్వరలోనే బినామీల పేర్లతో దోచుకున్న ప్రభుత్వ భూములను ఒక్క సెంటు కూడా వదలకుండా ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని, అధికారులు చట్టపరంగా చర్యలు తీసుకుంటున్న వారిపై విమర్శలు చేస్తూ టిడిపి నాయకుల పై నోరు పారేసుకుంటే రాబోవు రోజుల్లో అక్రమార్కుల భరతం పడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఎన్ ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, సిద్ధవటం క్లస్టర్ ఇంచార్జ్ దశరథ నాయుడు, రాజంపేట పట్టణ క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు, సుండుపల్లె మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రాజు, మాజీ మండల అధ్యక్షులు కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

రెండు గ్రామాల మధ్య ఘర్షణ నలుగురికి గాయాలు

మదనపల్లి క్రైమ్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త.

రెండు గ్రామాల మధ్య కర్రలతో దాడులు చేసుకున్న సంఘటన గురువారం మదనపల్లిలో చోటుచేసుకుంది. మండలంలోని అరవవాండ్లపల్లెకు చెందిన గణేష్ కృష్ణాపురానికి చెందిన హరికి మధ్య పెట్రోల్ బంకు వద్ద చిన్నపాటి ఘర్షణ నెలకొంది. దీంతో గణేష్ తన స్వగ్రామానికి చెందిన వారికి ఫోన్ లో ఘర్షణ జరిగిన విషయం తెలపడంతో, సుమారు 20 మందికి పైగా కృష్ణాపురం మద్దతు చేరుకున్నారు. తమ గ్రామానికి చెందిన వ్యక్తి పై దాడికి ప్రయత్నిస్తున్నారంటూ కృష్ణాపురం వాసులు సుమారు 20 మందికి పైగా అక్కడ చేరుకోవడంతో రెండు గ్రామాలకు చెందిన గ్రామస్తులు కరాలతో పరస్పర దాడులు చేసుకున్నారు. మదనపల్లి పుంగనూరు జాతీయ రహదారిపై జరగడంతో అటుగా వెళ్తున్నా వాహనదారులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న తాలూకా సిఐ కళా వెంకటరమణ, ఎస్సై చంద్రమోహన్ లు ఇరుగామస్తులను చదరగొట్టి తరిమివేశారు. ఈ ఘర్షణలో అరవాండ్లకు పిలిచిందిన గణేష్ (24), శివరాజు (35), సందీప్ (25), నారాయణస్వామి (45) లు గాయపడ్డారు. గాయపడిన వీరిని మదనపల్లి ఆస్పత్రికి తరలించి చికిత్సలు చేయిస్తున్నారు. ఘర్షణ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే షాజహాన్ భాష హటావుటినా సంఘటన స్థలానికి చేరుకుని ఇరు గ్రామస్తులతో చర్చించారు. రెండు గ్రామాల వద్ద పోలీస్ ఫైటింగ్ ఏర్పాటు చేయాలని డి.ఎస్.పి కి సూచించారు. ఈ ఘర్షణ సంబంధించి సుమారు 40 మందిపై కేసు నమోదు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు.

వాగు ఆక్రమిత ప్రభుత్వ భూమి వెంటనే స్వాధీనం చేసుకోండి

రాయచోటి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

పట్టణం బైపాస్ రోడ్డు నందు వాగు ఆక్రమిత ప్రభుత్వ భూమి వెంటనే స్వాధీనం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రెవిన్యూ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం రాయచోటి పట్టణం బైపాస్ రోడ్డు నందుగల ప్రభుత్వ భూములను కలెక్టర్ పరిశీలించారు. బైపాస్ రోడ్డు నందు గల రాయచోటి గ్రామ పొలం సర్వే నెంబర్ 592 "వాగు" భూమిగా స్వభావం కలిగి ఈ నెంబర్ నుండి సర్వేనెంబర్ 996/2తీ విస్తీర్ణం 1.62 సెంట్లు, సర్వే నెంబర్ 997 విస్తీర్ణం 8.34 సెంట్లు మరియు 1003 నందు 3.93 సెంట్లు ఉన్నట్లు తహశీల్దార్ నరసింహ కుమార్ కలెక్టరుకు వివరించారు. ఈ భూములపై దరఖాస్తు పట్టాలు ఇచ్చినట్లు రికార్డ్స్ నందు లేవని, అయినను భ్రమలో క్రయ విక్రయాలు జరిగినట్లు తెలుస్తోందన్నారు. ఇందుకు సంబంధించిన భూమి రికార్డులను కూడా కలెక్టరు పరిశీలించారు. ఇవి ప్రభుత్వ భూములుగా భావిస్తూ.. ప్రభుత్వ భూములపై క్రయ విక్రియాలు జరగకూడదు కాబట్టి వెంటనే ఈ భూములను తిరిగి స్వాధీన పరచుకోవాలని కలెక్టరు సూచించారు. అలాగే 22 తి (ఎ) క్రింద నమోదు చేయాలని, సదరు భూమిలో ఉన్న పెన్సింగ్‌ను కూడా తొలగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నరసింహ కుమార్, డిటీ, ఆర్ఐ, విఆర్ఓ, విఆర్ఎ, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏక పక్షంగా విచారణ చేసిన డీఎస్పీ

సునీతా, రాజశేఖర్ వేధింపులు వాస్తవం

కోర్టులో ఫాల్స్ కేసుగా నివేదిక ఇచ్చిన డీఎస్పీ

స్టేట్ మెంట్ కాఫీ ఇవ్వకుండా సాకులు

పులివెందుల, ఫిబ్రవరి 21, ప్రభాత వార్త :

మాజీ మంత్రి వైఎస్ వివేకా హత్య కేసులో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, వైఎస్ భాస్కర్ రెడ్డి, శివశంకర్ రెడ్డిలకు వ్యతిరేకంగా వాగ్మూలం ఇవ్వాలి అని వివేకా కుమార్తె సునీత, రాజశేఖర్ రెడ్డి, సీబీఐ అధికారి రాంసింగ్‌లు వేధింపులకు గురిచేయడం వాస్తవం అని వివేక వ్యక్తిగత కార్యదర్శి క్రిష్ణా రెడ్డి అన్నారు. శుక్రవారం డీఎస్పీని కలవడానికి కార్యాలయం వద్దకు క్రిష్ణా రెడ్డి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ సునీతా, రాజశేఖర్, సీబీఐ అధికారిల వేధింపు పై గతంలో పిర్యాదు చేసిన పోలీసులు పట్టించుకోక పోవడంతో కోర్టు ద్వారా ప్రైవేటు కేసు వేసాను అని దీనితో కోర్టు ఆదేశాలతో వారి పై అప్పట్లో కేసు నమోదు చేయడం జరిగింది అన్నారు. ప్రభుత్వం మారడంతో సునీత, రాజశేఖర్ మళ్ళీ కేసును రీవోక్ చేశారు అని ఆ మేరకు నెల క్రితం డీఎస్పీ మురళి మా ఇంటికి వచ్చి విచారణ చేశారు అని కోర్టు విచారణలో డీఎస్పీ ఫాల్స్ కేసుగా రిపోర్టు ఇచ్చారు అని అన్నారు. ఆ రిపోర్ట్ కాఫీ కావాలి అని కాళ్ళు అరిగేలా ఇప్పటికే పది సార్ల పైగా డీఎస్పీ కార్యాలయం వద్దకు వచ్చానని ఎపుడు చూసినా డీఎస్పీ లేదు మళ్ళీ రా అంటూ కుంటి సాకులతో వెనక్కి పంపుతున్నారు అని అన్నారు. ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకొని కేసును కొట్టి వేసేలా చేసుకున్నారన్నారు. విచారణ కాఫీ ఇస్తే నేను ఇచ్చిన వాగ్మూలం ఏమీ నమోదు చేశారో అర్థం అవుతుంది అని కావున ఏకపక్ష విచారణ కాకుండా వాస్తవాలు డీఎస్పీ వెల్లడించి నాకు న్యాయం చేయాలని క్రిష్ణా రెడ్డి కోరారు.

నిరంతర వెలుగలతో ఆవిరవుతున్న ప్రజాధనం

పీలేరు ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :



పట్టణంలో ఎటు చూసినా వీధి దీపాలు రాత్రిపగలు తేడా లేకుండా వెలుగుతూనే ఉంటాయి. కొన్నిప్రాంతాలతో తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లో ఇదే పరిస్థితి నెలకొని ఉంది. దీంతో పంచాయతీలపై అధికంగా బిల్లుల భారం పడుతోంది. నిరంతర వెలుగుల కారణంగా రూ. లక్షల్లో ప్రజాధనం అవిరవుతోంది. ఏదైనా పొదుపుగా వినియోగిస్తే భవిష్యత్తు తరాలుకు ఉపయోగపడపడే అవకాశం ఉంటుంది. అలా కాకుండా ఉంది కదా అని విచ్చల విడిగా వినియోగిస్తే భవిష్యత్తు అంధకారం అవుతుంది. ఇదే తంతు పంచాయతీల్లో నెలకొని ఉంది. పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భవనాలు, కార్యాలయాలు, వీధులు, పబ్లిక్ స్థలాల్లో ఏర్పాటి చేసిన విద్యుత్తు దీపాలు నిరంతం వెలుగుతూనే దర్శనిమిస్తున్నాయి. అధికార పాలకుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ జవాబుదారీతనం లేకపోవడంతో తంతు నడుస్తోంది. ఫలితంగా పంచాయతీల్లో రూ. కోట్లలో వికాయిలు నిలిచిపోయాయి.

థర్డ్ వైర్ లేకపోవడంతోనే సమస్యంతా

ప్రధానంగా ధరవైర్ సమస్యతో ఈ పరిస్థితి కొనసాగుతోంది. కేబుల్ వైర్లు కాలిపోవడంతో నియంత్రణ కొరడవుతోంది. గృహ, వాణిజ్య అవరాలతో పాటు వీధి దీపాలకు ఒకే లైన్ ద్వారా విద్యుత్తు సరఫరా అవుతుండడంతో ఈ సమస్య తలెత్తుతోంది. వీధి దీపాలకు ప్రత్యేకంగా (థర్డ్ లైన్) ఏర్పాటు చేసినట్లైతే పగతి వెలుగులు ఉండవు జిల్లాలోని మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు మూడో లైను ఏర్పాటు చేయించలేదు. ఫలితంగా విద్యుత్తు దీపాలు నిరంతరం వెలుగుతూ పంచాయతీలు రూ.లక్షల్లో వస్తున్న విద్యుత్తు బిల్లులు చెల్లించలేక బకాయిలు పడుతున్నాయి. పంచాయతీల అభివృద్ధి పేరుతో మంజూరవుతున్న నిధులను ఈ బిల్లులు చెల్లింపునకు వినియోగిస్తున్నారు. దీంతో పంచాయతీల్లో జరగాల్సిన అభివృద్ధి కుంబు పడుతోంది. ఈ నష్టనివారణలో పంచాయతీ, విద్యుత్తు అధికారులు ఎవరికి వారో విబందనలు చెపుతున్నారే తప్పా సమస్యకు పరిష్కారం చూపడంలేదని విమర్శిలు నసున్నాం. జిల్లాలో పంచాయతీలు 501, మేజర్ పంచాయతీలు 09 మైనర్ పంచాయతీలు. 492, ప్రభుత్వ కార్యాలయాలు 417, విద్యుత్తు దీపాలు 112 లక్షలు, విద్యుత్తు బకాయిలు రూ.437 కోట్లు,

అధికారులతో చర్చించి చర్యలు.

విద్యుత్తు శాఖ అధికారులతో చర్చించి పట్టణ వ్యాప్తంగా థర్డ్ లైన్ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటాం. విద్యుతు వృథాను అరికట్టి ఈ నిధులతో పంచాయతీ అభివృద్ధికి ఖర్చు చేసేందుకు చర్యలు ప్రారంభిస్తాం గురుమోహన్ ఈవో పీలేరు.

ఎమ్మెల్యే చొరవతో గ్రామీణ రోడ్లకు మహర్ధశ

కలికిరి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:

పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి చొరవతో పీలేరు నియోజకవర్గంలోని అన్ని గ్రామీణ ప్రాంతాల రోడ్లకు మహర్ధశ లభించింది. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణాలకు పల్లెపండగ నిధులలో కోట్లాది రూపాయలు ఎమ్మెల్యే మంజూరు చేయడం జరిగింది. దీంతో అన్ని గ్రామాల్లో సిమెంటు రోడ్ల నిర్మాణాలు చేపట్టడంతో గ్రామీణ ప్రాంత ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని మర్రికుంటపల్లె, పత్తేగడ కలికిరి మేజర్ పంచాయతీలలో సిమెంటు రోడ్ల నిర్మాణ పనులు పూర్తి కావడం జరిగింది. గుట్టపాలెం, పత్తేగడ, మర్రికుంట పంచాయతీల్లో రోడ్లు పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. పనులు పంచాయతీరాజ్‌శాఖాధికారులు, మండల స్థాయి అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

రసాభాసగా మున్సిపల్ సమావేశం

కమిషనర్ పై ధ్వజమెత్తిన వైసీపీ పాలకవర్గం

బద్వేల్, ఫిబ్రవరి 21 ,ప్రభాత వార్త

మున్సిపాలిటీ కార్యాలయము నందు శుక్రవారం మున్సిపల్ సమావేశం చైర్మన్ రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సమావేశానికి ఎమ్మెల్యే డాక్టర్ సుధా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బద్వేల్ మున్సిపల్ అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదనీ, కమీషనర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గ శాసన సభ్యురాలుగా ప్రజలు ఎన్నుకున్నప్రజా ప్రతినిధిగా ప్రతి మున్సిపల్ సమావేశానికి తాను, ఎమ్మెల్సీ సమావేశానికి హాజరవుతున్నా అజెండాలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పేర్లు నమోదు చెయ్యకపోవడం ఏమిటని ఆమె ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మున్సిపల్ అధికారులు ప్రోటోకాలను తప్పనిసరిగా పాటించేవారని, కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ప్రోటోకాల్ ను విస్మరించడం పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. బద్వేల్ మున్సిపాలిటీ పాలకవర్గం వైసీపీ పార్టీకి చెందిన వారు అయినప్పటికీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి మునిసిపల్ అధికారులు కౌన్సిలర్ పదవిలో ఉన్నా కూడా మున్సిపాలిటీ పరిధిలో పనులు చేయించుకోవాలంటే తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామనీ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం మున్సిపల్ కార్యాలయంలో టిడిపి నేతలు చెప్పినవారికి వత్తాసు పలుకుతున్నారనీ, వారు చెప్పిన వారికి పనులు త్వరగా చేస్తున్నారని వైసీపీకి చెందిన వారికి పనులు జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ వివరణ ఇవ్వబోతుండగా 30 మంది వైసిపి కౌన్సిలర్లు ఒక్కసారిగా ప్రశ్నించడంతో సభ రసాభాసగా మారింది. కమిషనర్ గా విధులలో చేరినప్పటి నుంచి ఆయన వార్డులలో పర్యటిస్తున్నప్పుడు ఆ వార్డు ప్రజా ప్రతినిధులు అయిన కౌన్సిలర్లను విషయం తెలపకుండా పర్యటించడం సమంజసము కాదని గతంలో పనిచేసిన మున్సిపల్ అధికారులు వార్డులలో పర్యటించేటప్పుడు ఆ వార్డు పరిధిలోనికి కౌన్సిలర్లకు, నాయకులకు తెలిపేవారన్నారు. బద్వేల్, మైదుకూరు రహదారి పక్కన తమ బంకును టిడిపి నేతలు చెప్పిన మాటలు విని ఉద్దేశపూర్వకంగా కమీషనర్ తొలగిచారు అంటూ 27వ వార్డు వైసిపి కౌన్సలర్ శీలి రమాదేవి ఆగ్రహం వ్యక్తం చేస్తూ గత 10 సంవత్సరాలుగా కిరాన బంకు ద్వారా జీవనం సాగిస్తు బంకు ద్వారా ఆధారపడ్డ తన కుటుంబానికి ఆశ్రయం లేకుండా చేశారని అదే ప్రాంతంలో పదుల సంఖ్యలో బంకులున్నా తమది మాత్రమే తొలగించారు అని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో కౌన్సిలర్ అడిగిన విషయాలకు సమాధానం ఇస్తూ మా పరిధిలోని ప్రతి పనిని ఉన్నత అధికారుల ఆదేశాల మేరకే చేస్తామని పాలక మండలి సభ్యులకు చెప్పిన పనులను అదేవిధంగా మున్సిపాలిటీ కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కల్పించకుండా మున్సిపల్ సిబ్బందిఅనతి కాలంలోనే పనులు చేస్తున్నామని సభా ముఖంగా ఆయన తెలిపారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సాయి కృష్ణ ,గోపాలస్వామి వైసీపీ .టిడిపి కౌన్సిలర్లు మునిసిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోగాలు ప్రబలకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు

భాజీపేట, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:

ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని చెమ్ముళ్లపల్లి బి.సీ కాలనీలో డాక్టర్ ఆయేషా సుల్తానా ఆధ్వర్యంలో డ్రైడే-డ్రైడే ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నాగరాజు సందర్శించి దోమలు ద్వారా వెక్టర్ సీజనల్ వ్యాధులు రాకుండా ఉండాలంటే ప్రతి శుక్రవారం ఇంట్లో ఉన్న తొట్టెలు, బాణలు, కూలర్స్, టైర్స్‌లను శుభ్రంగా చేసుకుంటూ ఉండాలని దోమతెరలు వాడాలని సాయంత్రం పూట వేపాకుతో పొగ వేసుకోవాలని నీళ్లు నిలువ ఉన్న చోట ఆయిల్ బాల్స్ వేసుకోవాలని సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి వెంకటరెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్ నరసింహారెడ్డి అలాగే ఖాజీపేట వైద్య సిబ్బంది, ఆరోగ్య విస్తరణ అధికారి బి.నాగభూషణం, సూపర్‌వైజర్స్ శోభన్‌బాబు, కృష్ణప్రియ, ఆశనోడల్ ఆఫీసర్ అరుణ మరియు ఏఎన్ఎం సుజాత, సీహెచ్ఓ ఉమా, ఆశా కార్యకర్తలు ఎం.రాజేశ్వరి, బి.రోజమ్మను మూడు టీమ్స్ ఏర్పాటుచేసి ఫీవర్ సర్వే మరియు లార్వా సర్వే చేయించారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు గురించి మలేరియా, డెంగ్యూ, చికెన్ గుణ్యా, ఫైలేరియా గురించి అవగాహణ కల్పించారు. తదనంతరం అసంక్రమిత వ్యాధులు ఎన్‌సీడీ 3.0లో భాగంగా బ్లడ్ ప్రెషర్, బి.పి, షుగర్, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భసాయ క్యాన్సర్ పరీక్షలు నిర్వహించి సర్వేని వెరిఫై చేశారు. అలాగే మొత్తం ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గృహాలు 11956కు గాను 5472గృహాలు పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన గృహాలు 6484, పూర్తి చేయాలని 54శాతం జరిగిందని మిగిలిన సర్వేని త్వరగా పూర్తి చేయమని ఆదేశించడమైనదని తరువాత గర్భవతులు నమోదు, హైరిస్క్ గర్భవతులను గుర్తించుట మరియు చిన్న పిల్లల వ్యాధి నిరోధక టీకాల శాతం పెంచవలసిందిగా ఆదేశించారు. మండల ప్రాథమిక పాఠశాలను సందర్శించి రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం గురించి వివరించడం జరిగింది. చిన్న పిల్లలలో వచ్చే అంగవైకల్యం, హిమోగ్లోబిన్ పరీక్షలు, ఎత్తు, బరువు, బ్లడ్ ప్రెషర్, కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

600 రూపాయల సెక్యూరిటీ లాక్ (తాళం)తో దొంగతనాలకు చెక్

రాయచోటి ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

పట్టణ ప్రజలు సెక్యూరిటీ లాక్ (తాళం) ఉపయోగించుకోవాలని రాయచోటి అర్బన్ సీఐ చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక అర్బన్ పోలీస్ స్టేషన

తాగునీటి కోసం మంత్రి దృష్టికి

నిమ్మనపల్లె, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :

గత ఐదేళ్ళుగా గత ప్రభుత్వంలో తెలుగుదేశం సానుభూతి పరుల ఇళ్ళకు తాగునీరు ఇవ్వని ఘటన జిల్లాలోని నిమ్మనపల్లె మండలం వెంగంవారిపల్లె పంచాయతీ ముతకనవారిపల్లెలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితులు శివగంగిరెడ్డి అందించిన సమాచారం మేరకు ముతకనవారి పల్లెలో 9కుటుంబాలు నివాసం ఉండగా, అందులో రెండు కుటుంబాలు తెలుగుదేశం సానుభూతిపరులు ఉండడంతో వారి ఇళ్ళకు తాగునీటి సౌకర్యం లేకుండా గత ఐదేళ్ళుగా గడిపారు. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి మండలస్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా పట్టించుకోకపోవడంతో ఆ ఇంటిలోవారు మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళేందుకు వెళ్ళారు. ఈ విషయంపై ఎంపిడిఓ పరమేశ్వర్‌రెడ్డిని వివరణ కోరగా తాము ఆ గ్రామానికి వెళ్ళి బాధితుల సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.

విద్యార్థులు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలి

పీలేరు ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :

బహుమతులు అందుకున్న విద్యార్థులతో మానవత ప్రతినిధులు

విద్యార్థులు నైతిక విలువలను పాటిస్తూ తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని విశ్రాంత ఆర్.జె.డి గన్నా ప్రభాకర్ తెలిపారు. శుక్రవారం స్థానిక కోటపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నైతిక విలువలు, కెరీర్ గైడెన్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కచ్చితంగా క్రమశిక్షణ, నిజాయితీ, కష్టపడే తత్వాన్ని కలిగి ఉంటే జీవితంలో ఎటువంటి ఇబ్బందులు వుండవని తెలియజేశారు. అదేవిధంగా విశ్రాంత అధ్యాపకులు రాయ ఆనంద్ కెరీర్ గైడెన్స్ మీద సలహాలు సూచనలు ఇచ్చారు. అనంతరం "విద్యార్థులు నైతిక విలువలు" అంశంపై 9వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన ముగ్గురు విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. పదవ తరగతి విద్యార్థులకు వ్రాత పరికరాలు సంస్థ సభ్యులు పురంరమణ, మల్లగుంట నాగరాజులు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబు రెడ్డి, ఉపాధ్యాయులు పోతంశెట్టి రమేష్, కార్యక్రమ నిర్వహకులు మానవత చైర్మన్ వంగిమళ్ళ రామచంద్ర, మానవత అధ్యక్షులు శెట్టి సుబ్రహ్మణ్యం, ప్రధానోపాధ్యాయులు, రెడ్డెప్ప రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు సుధాకర్ బాబు, అలివేలు, సిద్ధవటం సుబ్రహ్మణ్యం, ,అక్రం బాష తదితరులు పాల్గొన్నారు.

సమాచారశాఖ ఇన్చార్జిగా మద్దిరాల

పీలేరు ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :

వైయస్సార్ సిపి పార్టీ నియోజకవర్గ సమాచార శాఖ ఇన్చార్జిగా మద్దిరాల మల్లికార్జున నియమించినట్లు పీలేరు మాజీ శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి తెలిపారు సందర్భంగా మద్దిరాల మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై జరిగే అరాచకాలను ఎప్పటికప్పుడు సమాచార శాఖ ద్వారా తెలియజేస్తానని నాకు ఈ పదవి కట్టబెట్టినందుకు రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డికి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి పీలేరు మాజీ శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డికి , మాజీ మార్కెడ్ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన అన్నారు

కార్యకర్తలకు అండగా ఉంటాం

వాల్మీకిపురం ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :

పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలు, నాయకుల కుటుంబాలకు తెదేపా అండగా ఉంటుందని పీలేరు ఎమ్మల్యే నల్లారి కిషోర్కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని చింతపర్తిలో జరిగిన ఒక కార్యక్రమానికి మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ కంభం నిరంజన్రెడ్డి, సింగల్విండో మాజీ అధ్యక్షుడు చెరుకు ద్వారకనాథరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డిలతో కలిసి హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెదేపా అభివృద్ధి కోసం అహర్నిశలు పని చేసిన కార్యకర్తలు, నాయకుల కుటుంబాలకు తెదేపా అండగా ఉంటుందని తెలిపారు. ఈ నేపథ్యంలో తెదేపానాయకులతో కలిసి ఎమ్మెల్యే చింతపర్తికి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెదేపానాయకులు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కోసూరి చంద్రమోళి, కేనీరెడ్డి, శేషురెడ్డి, జేకే నాయుడు, ఎస్ఆర్, శ్రీనివాసులు, కలందర్, మహేష్ లక్ష్మీనారాయణ, గోపి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక ప్రయోజనాల కోసం కృషి చేద్దాం

పీలేరు ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :

అధికారి మధుసూదన్

గ్రామాలను నాటు సారా రహితంగా తీర్చిదిద్ది ప్రజల సామజిక, ఆర్థిక ప్రయోజనాలను కాపాడామని రాయచోటి ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి జి. మధుసూదన్ తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక పీలేరు ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ నెల 19న చేపట్టిన నవోదయం 2.0 కార్యక్రమాన్ని విజయవంతం చేసి, అన్నమయ్య జిల్లాను నాటు సారా రహిత జిల్లాగా మార్చడానికి కృషి చేద్దామని అన్నారు. అందులో భాగంగా పీలేరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో తీసుకోవలసిన చర్యలపై సిబ్బందికి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వై జోగేంద్ర, స్థానిక సీఐ వి. సుబ్బారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

24న నందీశ్వరుడి ప్రతిష్టామహోత్సవం

వాల్మీకిపురం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:పట్టణ శివారు ప్రాంతంలోని వీరభద్ర గిరిపై వెలసిన శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో ఈనెల 24వ తేది నందీశ్వరుడి ప్రతిష్టా మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు బాలాజీ శుక్రవారం తెలిపారు. అలాగే 26వ తేది మహా శివరాత్రిని పురస్కరించుకుని కొండపై స్వామి వారికి విశేష పూజా కార్యక్రమాలతో పాటు అభిషేకాలు, హోమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు కొండపై అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు మాఘమాసం పురస్కరించుకుని జరిగే విశేష కార్యక్రమాలకు పెద్దఎత్తున ప్రజలు హాజరవ్వాలని కోరారు.

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

బద్వేల్ అర్బన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

ప్రభుత్వం ఆప్కాష్ సంస్థలను రద్దుచేసి మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేసేలా చూడాలని కోరుతూ శుక్రవారం మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ సుధ కు వినతిపత్రం అందించారు. మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమెకు ఆ సంఘం నాయకులు తమ సమస్యలను వివరిస్తూ వినతి పత్రం అందజేశారు. గత వైసిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆప్కాస్ సంస్థను రద్దు చేయాలని ఈనెల 6వ తేదీ న జరిగిన మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు ఆప్కాష్ సంస్థను రద్దుచేసి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కోరారు. ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించిన వారిలో యూనియన్ జిల్లా అధ్యక్షులు నాగేంద్రబాబు, పట్టణ అధ్యక్షులు శ్యాం ప్రవీణ్ ,కార్యనిర్వాహక అధ్యక్షులు హరి, ఉపాధ్యక్షులు శ్రీనివాసులు , తదితరులు ఉన్నారు.

డేరాబాబా ఆశ్రమంలా ఆకేపాటి ఎస్టేట్

రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

డేరాబాబా ఆశ్రమంలా ఆకేపాటి ఎస్టేట్ ఉందని, జగన్ వైజాగ్ రుషికొండలోని ఒక ప్యాలస్ ప్రభుత్వ నిధులతో కట్టితే,ఇక్కడ రాజంపేటలో అమర్నాథ్‌రెడ్డి ప్రభుత్వ భూములు మరో రుషికొండలా ఆకేపాటి ఎస్టేట్ కట్టారని తెలుగుదేశం పార్టీకి చెందిన మండల కమిటీ నేతలు ధ్వజమెత్తారు. అమర్నాథ్ రెడ్డిఅవినీతి కోటను కూల్చే వరకు వదలమని రాజంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చమర్తి సురేష్ రాజు,రాజంపేట మండల అధ్యక్షులు గన్నె సుబ్బనరసయ్య నాయుడు, నందలూరు మండల అధ్యక్షులు జంగం శెట్టి సుబ్బయ్య, సిద్ధవటం మండల అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి,సుండుపల్లె మండల కళ్ళె రెడ్డప్ప ఒంటిమిట్ట మండల అధ్యక్షులు,గజ్జల నరసింహారెడ్డి, వీరబల్లె మండల అధ్యక్షులు బాలు గోపాల్ రాజు,టిడిపి పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు,సిద్ధవటం క్లస్టర్ ఇంచార్జ్ దశరథ నాయుడు, రాజంపేట క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు చెప్పారు.అక్రమ ఆస్తులు,కబ్జాలపై విచారణకు సిద్ధమా అని సవాల్ విసిరారు. దొంగ నాటకాలను ప్రజలు గమనిస్తున్నారని గుర్తుంచుకోవాలన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దళితులకు అన్యాయం జరిగిందని ఎమ్మెల్యే ఆకేపాటి దొంగ ఏడుపులు ఏడుస్తున్నారని,మరి రాజంపేట నియోజకవర్గ వ్యాప్తంగా,ముఖ్యంగా ఆకేపాడు ప్రాంతంలో ఎంతోమంది దళితుల కడుపు కొట్టి భూములు దోచుకున్నప్పుడు, వారి పేరుతో ఉన్న ఆస్తులను కుటుంబ సభ్యుల పేరుతో మార్చుకున్నప్పుడు ఎందుకు బాధపడలేదని ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో టిడిపి ఎంపిటిసి సురేష్ బాబు, మాజీ సర్పంచ్ దొరబాబు,సీనియర్ నాయకులు కళాధర్, కొమ్మివారి పల్లె రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

నేటి తరానికి అందించాలి

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:

తెలుగు భాష అజంత భాషని, ఎంతో అందమైన మన తెలుగు భాష గొప్పతనాన్ని పిల్లలకు తెలియజేయవలసిన అవసరం ఎంతో ఉందని రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ సాదు గోపాలకృష్ణ అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ సందర్భంగా స్థానిక మున్సిపల్ గాంధీ పార్కులో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పట్టణంలో ని భాషాభిమానులు కవులు రచయితలు సమావేశమై తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కడప జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రభుత్వం తెలుగు భాష అభివృద్ధికి వెంటనే అధికార భాష సంఘాన్ని తెలుగు అకాడమీలను ఏర్పాటు చేయాలని గ్రంథాలయాలకు చైర్మన్లను నియమించాలని రచయితల పుస్తకాలు కొనుగోలు చేయాలని తెలుగు విశ్వవిద్యాలయాన్ని కడపలో నెలకొల్పాలని అన్నారు. ఈ సమావేశంలో అధికారభాష సంఘ పూర్వ సభ్యుడు తవ్వా వెంకటయ్య, తెలుగు భాషాభిమాని ఆరవేటి రాజా, కాశివారపు వెంకటసుబ్బయ్య, కొత్తపల్లి శీను, జానపద గాయకుడు ఖమ్మం పామిలేటి, సహదేవుడు, నాగు మల్ల విశ్వప్రసాద్ కాళే దేవానంద్,డాక్టర్ తవ్వ సురేషు, పెరుగు భవాని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహమీ పథకం పని పుస్తకాల కోసం నమోదు చేసుకోండి

బ్రహ్మంగారిమఠం ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:

మండలంలోని రైతులు కూలీలు ఎవరైనా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ అభివృద్ధి పథకం ద్వారా (కరువు)పనులు చేయాలనుకుంటే పుస్తకాల కోసం నమోదు చేసుకోవాలని ఎపిఒ హరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలు కులీలు ఎవరైనా కొత్తగా ఉపాధి పని చేయాలంటే కొత్త పుస్తకాల కోసం నమోదు చేసుకోవాలని, నమోదు చేసుకోక మునుపే మీ ఇంటిలో ఎంతమంది అయితే 18 సంవత్సరాలు నిండిన వారు ఉండి, ఉంటే వారందరికీ పోస్ట్ ఆఫీస్ నందు అకౌంట్ చేసుకొని, అకౌంట్ పుస్తకము, మీ ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ తీసుకొని బ్రహ్మంగారిమఠం లోని ఆఫీస్ నందు నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఒక వేళ గతంలో మీ దగ్గర ఉపాధిహమీ పుస్తకం ఉండి, మీరు పనికి వెళ్ళక పోతే, మీదగ్గర ఉన్న పాత పుస్తకం, అకౌంట్ పుస్తకం, ఆధార్ కార్డు తీసుకొని వచ్చి రెన్యువల్ చేసుకోవాలన్నారు. కాబట్టి మండలంలోని ప్రజలు ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని గమనించి ఉపాధి హామీ పుస్తకాలు పొందాలని తెలిపారు.

వైసీపీ స్టేట్ బిసి సెల్ జాయింట్ సెక్రటరీగా గెవన్న

రామసముద్రం పిబ్రవరి 21 ప్రభాతవార్త

రామసముద్రం మండలం చొక్కాండ్లపల్లె గ్రామ పంచాయతీ కనగాని గ్రామానికి చెందిన బిసి నాయకులు గెవన్న వైసీపీ స్టేట్ బిసి సెల్ సెక్రటరీ గా నియమితులయ్యారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లో గత ఎన్నికలలో క్రియాశీలకంగా పని చేసి పార్టీకి ఎనలేని కృషి చేశారు, పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి సిఫారసు చేయడంతో ఆయనను నియమించారు. ఈ సందర్భంగా గెవన్న మాట్లాడుతూ నాకు ఈ పదవి రావడానికి సహకరించిన రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి మాజీ మంత్రి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మదనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ మాజీ ఎమ్మెల్యే తిప్పారెడ్డి మాజీ ఎమ్మెల్సీ సభ్యుడు నరేస్‌కుమార్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. బిసి నాయకులు గెవన్న మాట్లాడుతూ వైసీపీ పార్టీ బలోపేతం కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. మండల వైసీపీ నాయకులు అభినందనలు తెలిపారు.

పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన సీఐ సత్యనారాయణ

రామసముద్రం పిబ్రవరి 21 ప్రభాతవార్త

మండలంలోని పోలీస్ స్టేషన్ ను శుక్రవారం మదనపల్లి సీఐ సత్యనారాయణ తనిఖీ నిర్వహించారు, పలు కేసులు సంబందించిన రికార్డ్ లను పరిశీలించారు, వివిధ ఆలయాల్లో ప్రధాన అర్చకులుగా పూజలు నిర్వహిస్తున్న పూజారులు గ్రామస్థులు సీఐకి వినతిపత్రం ఇచ్చారు. తర తరాలుగా వీరి వంశీస్తులు పూజారులుగా ఉన్నారని వీరినే కొనసాగించాలని సీఐ కి తెలిపారు. అలాగే బలసముద్రం గ్రామస్థులు ఆలయ కమిటీ సభ్యులు చే వాళీశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను నిర్వహించాలని సీఐ కి గ్రామ స్థులు,ఆలయకమిటీ సభ్యులు తెలియజేశారు. సీఐ మాట్లాడుతూ వాళీశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఏ సమస్యలు రాకుండా జరుపుకోవాలన్నారు. రాబోయే మహా శివరాత్రి పండుగ సందర్భంగా వాలీశ్వర స్వామి బ్రహ్మోత్స వాలకు పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎస్సై, పోలీస్ సిబ్బంది కి సూచనలు ఇచ్చారు, సరిహద్దులోని చెక్ పోస్ట్ వద్ద నిఘాను పెంచాలని ఎస్సై కి సూచించారు, కొత్తవ్యక్తులు రాకపోకలపై ప్రత్యేక ద్రుష్టిపెట్టాలని అన్నారు, గ్రామాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత పోలీస్ ల పై ఉందన్నారు,సమస్యా త్మాకంగాఉండే గ్రామాలకు మనం వెళ్లి నిఘా ఉంచాలని అన్నారు. సీఐ సత్యనారాయణ, ఎస్సై రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

విశ్వంస్కూల్ విద్యార్థులకు చట్టాలపై అవగాహన

కురబలకోట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :

అంగళ్ళుకు సమీపంలోని విశ్వం స్కూల్ సిబిఎస్ఈ ఆరవ తరగతి విద్యార్థులు శుక్రవారం ముదివేడు పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. అక్కడి పోలీస్ సిబ్బంది విధులు, కార్యకలాపాలపై గురించి పోలీసులు అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల నివారణ, భద్రతా చర్యలు ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. శాంతిభద్రతలను సంరక్షిస్తూ ప్రజల జీవితాలకు, ఆస్థులకు రక్షణ కల్పిస్తూ, నేరాలు, విధ్వంసాలు జరగకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన పోలీస్‌వ్యవస్థ తగిన చర్యలు తీసుకుటుందని తెలిపారు. వీటిపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని పోలీస్‌సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రోజలిన్ ప్రియ, స్కూల్‌వైస్ ప్రిన్సిపాల్ జీవన్, అడ్వయిజర్ కాశయ్య, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

భూగర్భ జలాలను పెంపొందించడమే వాటర్ షెడ్ ఉద్దేశ్యం

మదనపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

భూగర్భ జలాలను పెంపొందించడమే వాటర్ షెడ్ పథకం యొక్క ముఖ్యఉద్దేశ్యమని ప్రజాప్రతినిధులు, అధికారులు తెలిపారు. శుక్రవారం దుబ్బిగానిపల్లె సర్పంచ్ బుడ్డయ్య ఆధ్వర్యంలో వాటర్ షెడ్ యాత్ర అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి పిఓ ఖాజా మొయినిద్దీన్, జేఈ ప్రత్యూష, టీఓలు మల్లికార్జున, ధర్మేంద్ర, కాత్యాయని, ఉప సర్పంచ్ సుధాకర్, రాజగోపాల్ హాజరయ్యారు. ఇందులో భాగంగా మొక్కలు నాటి వాటికి నీరు పోశారు. ఈ సందర్భంగా పిఓ ఖాజా మొయినిద్దీన్ మాట్లాడుతూ భూగర్భ జలాలను పెంపొందించే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. అనంతరం సర్పంచ్ బుడ్డయ్య మాట్లాడుతూ వాటర్ షెడ్ పథకం అన్నదాతలకు ఓ వరం లాంటిదన్నారు.అర్హత కలిగిన ప్రతి రైతు ఈ వాటర్ షెడ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఇందులో భాగంగా పాఠశాల విద్యార్థులచే స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్, వాటర్ షెడ్ కార్యక్రమాలపై క్విజ్ పోటీలు,వ్యాసరచన పోటీలు నిర్వహించి సర్టిఫికెట్లు,బహుమతులు ప్రదానం చేశారు.చివరగా ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మహాశివరాత్రికి ప్రత్యేక సర్వీసులు

పీలేరు ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:

మహాశివరాత్రి ఉత్సవాలకు పీలేరు డిపో నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ పి నిర్మల అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 26 27 తేదీల్లో రెండు రోజులు పాటుపీలేరు తలకోన. 25. బసన్న గారి పల్లె తలకోన మూడు. భాకరాపేట తలకోన 4. బోడెవండ్లపల్లె తలకోన 4 27 28 తేదీల్లో కలకడ జరిగి 10 సర్వీసులు నడుపుతున్నట్లు ఆమె తెలిపారు ప్రయాణికులు భక్తులు ఈ అవకాశాన్ని సంయోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐ సుబ్బమ్మ గ్యారేజ్ ఎంఎఫ్ హరినాథ్ రెడ్డి. బస్ స్టేషన్ మేనేజర్ బాబు నాయక్ పాల్గొన్నారు.

అధ్యాపకులకు డాక్టరేట్ ప్రధానం

పీలేరు ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :

సంజయ్ గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పీలేరులో కంప్యూటర్ సైన్స్ విభాగంలో అధ్యాపకులుగా పనిచేస్తున్న జె కిషోర్ కుమార్ రెడ్డికి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. ఈ మేరకు శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం పరీక్ష నియంత్రణాధికారి నోటిఫికేషన్ జారీ చేశారు. శ్రీ వెంకటేశ్వర పైతాలయం కంప్యూటర్ సైన్స్ విభాగంలో ఆచార్య ఎస్ రామకృష్ణ పర్యవేక్షణలో ఇంటిగ్రేషన్ ఆఫ్ అడ్వాన్స్ ఇమేజ్ ఎన్ హన్సిడ్ రిట్రీవల్ వెబ్ సెర్చ్ ఇంజన్స్ అండ్ అప్లికేషన్స్ టు అనాలసిస్ ఆఫ్ 2 డి 3డి ప్రిన్ ఎమ్మార్జై ఇమేజెస్ అనే అంశంపై వీరు పరిశోధన చేసి సిద్ధాంత గ్రంధాన్ని విశ్వవిద్యాలయానికి సమర్పించారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం సుధాకర్ రెడ్డి మరియు అధ్యాపకులు కిషోర్ కుమార్ రెడ్డిని అభినందించారు.

ఇంటింట న్యాయ ప్రచారం

కడప లీగల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ మరియు గౌరవ ఏపీ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా శ్రీమతి జి.శ్రీదేవి, ఛైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సూచనల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.బాబాఫకృద్దీన్ శుక్రవారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇంటింటా ప్రచారం నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటి న్యాయ ప్రచారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ సదవకాశాన్ని ప్రత్యేక పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంటింటా న్యాయ ప్రచారంలో జిల్లా వ్యాప్తంగా 6279 గృహాలను విజిట్ చేయడం జరిగిందన్నారు. అందులో 85 మంది ఎదుగుదల లోపాలున్న పిల్లలను గుర్తించడం జరిగింది. ఏమైనా సమస్యలుంటే కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ దృష్టికి తీసుకురావచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటరీలు, ఏఎన్‌ంలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ వర్కర్లు, వైద్యాధికారులు, భవితా సెంటర్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదులు విధులు బహిష్కరణ

కడప లీగల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:

న్యాయవాదుల వృత్తిపరమైన ఇబ్బందులకు గురి చేసే న్యాయవాదుల చట్ట సవరణ బిల్లు-25 ను వ్యతిరేకిస్తూ రాయచోటి న్యాయవాదులు శుక్రవారం కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. రాయచోటి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.ప్రభాకర్‌రెడ్డి ప్రధాన కార్యదర్శి పి.రెడ్డయ్య నేతృత్వంలో రాయచోటి న్యాయవాదులు విధులను బహిష్కరించి కోర్టు మెయిన్ గేటు వద్ద నిరసన తెలిపారు. కేంద్ర మంత్రిత్వశాఖ ప్రవేశపెట్టిన న్యాయవాదుల చట్ట సవరణ బిల్లు-25 అమల్లోకి వస్తే బార్ కౌన్సిల్ స్వతంత్ర్య ప్రతిపత్తిని, న్యాయవాదుల వృత్తిపరమైన సమస్యలకు కారణం అవుతుందని న్యాయవాదులు ఆందోళన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా న్యాయస్థానాలన్నింటిలో కూడా న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలిపారని వారన్నారు. ఈ కార్యక్రమంలో రాయచోటి బార్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి నాగముని, న్యాయవాదులు ఆనంద్‌కుమార్, చిన్నయ్య, ఈశ్వర్, రెడ్డిబాషా, హూమయున్ బాషా, రవిశంకర్, నిరంజన్, వరలక్ష్మి, కృష్ణమా, సయ్యద్ బాషా, న్యాయవాద గుమస్తాల సంఘం నాయకులు రామకృష్ణ, సుబ్బరామయ్య, రమణ, వీర నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

మదనపల్లె డిప్యూటి తహశీల్దార్‌గా బాబ్జి

మదనపల్లె, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :

మదనపల్లె డిప్యూటి తహశీల్దార్‌గా బాబ్జీ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడున్న డిప్యూటి తహశీల్దార్ రాయచోటికి బదిలీ కావడంతో నిమ్మనపల్లెలో డిటిగా ఉన్న బాబ్జి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందన్నారు. ప్రధానంగా ప్రభుత్వ భూముల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. ప్రజామస్యల పరిష్కారానికి శాయశక్తులా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

కనసానివారిపల్లెలో కిశోరీ వికాసం

కురబలకోట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :

కురబలకోట మండలం కనసానివారిపల్లె గ్రామ సచివాలయంలో శుక్రవారం కిశోరీ వికాస్ కార్యక్రమాన్ని సర్పంచ్ ఆర్‌కె.క్రిష్ణారెడ్డి అధ్యక్షతన ఐసిడిఎస్ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎల్‌డిఓ మాట్లాడుతూ గ్రామంలో బడి మానేసిన పిల్లలు ఎవరూ ఉండరాదని సూచించారు. ఎంపిడిఓ గంగయ్య మాట్లాడుతూ బాల్య వ

పారదర్శకత కరువైన స్వయం ఉపాధి పథకం

ప్రొద్దుటూరు ఫిబ్రవరి 21 ప్రభాసవార్త

కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చెప్పుకుంటున్న చంద్రన్న ఉపాధి పథకం ద్వారా కేవలం టిడిపి శ్రేణులకే ఉపాధి దొరుకుతుందని వైసిపి నాయకులు శేఖర్ యాదవ్ గోమిరెడ్డి వంశీధర్ రెడ్డిలు విమర్శించారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ చంద్రన్న ఉపాధి పథకం ద్వారా ప్రొద్దుటూరులో లక్షల మంది లబ్ధిదారులు ఉంటే వందల సంఖ్యలో రుణాలు మంజూరు చేయడం సరికాదన్నారు. లబ్ధిదారుల ఎంపికలో కూడా పారదర్శకత లోపించిందని ఎద్దేవా చేశారు. స్థానిక టిడిపి నాయకులు దళారులుగా ఏర్పడి వారు సూచించిన వారికే రుణాలు మంజూరు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు ఎన్నికల సమయంలో మోసపూరితమైన వాగ్దానాలు చేసి ప్రజలను మరోసారి మోసం చేసి చంద్రబాబు నైజాన్ని బయట పెట్టుకున్నారని వారు విమర్శించారు. సమావేశంలో కౌన్సిలర్లు వంశీధర్‌రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

ధ్యానంపై అవగాహన కార్యక్రమం

వేంపల్లి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :

వేంపల్లిలోని శ్రీ చైతన్య హై స్కూల్లో శుక్రవారం ధ్యానం అవగాహనా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బి. రమేష్ రెడ్డి, ఎస్. జై లలిత తమ విలువైన మాటలతో, ధ్యానం యొక్క ప్రయోజనాలు, మానసిక శాంతి, ఒత్తిడి నియంత్రణ అంశాలపై అవగాహనను పంచుకున్నారు. ధ్యానం ద్వారా మనస్సు ఎలా ప్రశాంతమవుతుందో, ఏకాగ్రత పెరుగుదలతో పాటు శారీరక ఆరోగ్యం పట్ల కూడా దాని ప్రభావాన్ని వివరిస్తూ, విద్యార్థులు, ఉపాధ్యాయులకు మార్గదర్శకత్వం అందించారు. ఇంకా, స్కూల్ కరస్పాండెంట్ బి. చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో కీలక పాత్ర పోషించి, ధ్యానం విద్యార్థులు, ఉపాధ్యాయులు సిబ్బంది జీవితాల్లో కొత్త ఆశ, ప్రేరణ, స్ఫూర్తిని అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా స్కూల్ సమాజంలో ధ్యానం పట్ల అవగాహన పెరిగి, మానసిక, శారీరక మరియు సామాజిక ఆరోగ్యాన్ని మెరుగుపరచుకునే మార్గాన్ని నిరూపించడమే కాక, భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరాన్ని ప్రతిబింబించింది.

మాతృభాషది ప్రముఖ పాత్ర

వేంపల్లి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :

మనుషుల మధ్య అనుబంధాలు పెంచడంలో మాతృభాషది ప్రముఖ పాత్ర అని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి ఎన్ తులసిరెడ్డి అన్నారు. వేంపల్లిలో శుక్రవారం అంతర్జాతీయ మాతృ బాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ శ్వాస, భాష ఒకటే.. శ్వాస ఆగితే మనిషి చస్తాడని, భాష ఆగితే జాతి చస్తుందన్నారు. వేంపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన తెలుగు పండితులు ధర్మా రెడ్డి, కృష్ణ వేణి, పద్మజ వేంపల్లి జిల్లా పరిషత్ ఉర్దూ పాఠశాల తెలుగు పండిట్ వెంకట రమణ, ట్రిపుల్ ఐటీ తెలుగు లెక్చరర్ బ్రహ్మానందయ్యను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా ప్రధన కార్యదర్శి సంగమేశ్వర రెడ్డి, తులసిరెడ్డి సతీమణి అలివేలమ్మ, మస్తాన్ వలి, కాంగ్రెస్ నాయకులు సుబ్రమణ్యం, చెన్నకేశవ, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, బద్రీనాథ్, వెంకటేష్, మహబూబ్ బాషా, ఇచేర్ రమణ, నాగరాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాలను అభివృద్ధి చేసేందుకు కృషి

తొండూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :

వసతి గృహాలను అన్నివిధాల అభివృద్ధి చేసి పిల్లలకు మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి అన్నారు. తొండూరులోని బీసీ బాయ్స్ హాస్టల్ లో ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి చొరవతో మంజూరైనటువంటి ఫ్లోరింగు బాత్రూమ్స్ మెయింటెనెన్స్, 2వేల లీటర్ల కెపాసితో రెండు నీటి డ్రమ్ములు బాత్రూం డోర్స్ కిటికీలు మొదలైన వాటికి సంబందించిన పనులను శుక్రవారం ఆమె ప్రారంభించి శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకుడు బి.వి రమణారెడ్డి, సైదాపురం నరసింహారెడ్డి, మల్లేల శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి, టైలర్ శివారెడ్డి ఉపేంద్ర నాయుడు, తాళ్లపల్లివెంకటేశ్వర్ రెడ్డి, గంగి రెడ్డి మహేశ్వర్ రెడ్డి రామాపురం మహేశ్వర్ రెడ్డి. హాస్టల్ వార్డెన్ ఫరూక్ తొండూరు మండల ఏ ఈ కుమార్ తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

రైతులకు భరోసా ఇవ్వని టిడిపి పాలన

కడప కార్పొరేషన్ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి వచ్చాక పంట పెట్టుబడికి సహాయం లేదని, పంటలు ఎండిపోతున్న పట్టించుకోలేదని, మద్దతు ధరలు లేక రైతుల కంట కన్నీరు కారుతోందని మాజీ ఎమ్మెల్యే, కడప జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు పి. రవీంద్రనాథ్ రెడ్డి బాధను వ్యక్తం చేశారు. మ్యానిఫెస్టోలో పొందుపరిచిన అంశాలు నెరవేర్చలేదని కూడా దుయ్యబుటారు. శుక్రవారం కడప వైసిపి కార్యాలయంలో మీడియా సమావేశం రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు పాలనలో కరువు విలయతాండవం ఆడుతుందన్నారు. రైతులకు పెట్టుబడి సహాయం ఇస్తామన్న హామీ ఇంతవరకు నెరవేర్చలేదని తెలిపారు. ఈ క్రాప్ విధానాన్ని, రైతు భరోసా కేంద్రాలను నిర్వీర్యం చేశారన్నారు. 147 ఇంటిగ్రేటెడ్ ల్యాబ్ లను ప్రైవేటుపరం చేస్తున్నారని ఆరోపించారు. మిర్చి, కంది, శనగ, మినుము, పత్తి, టమోటా వంటి పంటలకు రేటు లేదన్నారు. ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. కార్యక్రమంలో రైతు నాయకులు సంబటూరు ప్రసాద్ రెడ్డి, వైసిపి నాయకులు పులి సునీల్ కుమార్, నాగేంద్రా రెడ్డి, శ్రీరంజన్ రెడ్డి, షఫీ, చందన్, ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

రామసముద్రం పిబ్రవరి 21 ప్రభాతవార్త

మండలంలోని ఏపీ ఆదర్శపాఠశాలలో2025,26విద్యా సంవత్సరానికి సంబంధించి 6వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులను ఈనెల 25 నుంచి స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ మునిస్వామి నాయక్ తెలిపారు ఫీజు చెల్లింపునకు మార్చి 31వరకు గడువు విధించామని పేర్కొన్నారు.బీసీ, ఓసీలు రూ.150, ఎస్టీ,ఎస్టీలు రూ.75 చొప్పున పరీక్ష ఫీజు చెల్లించాలి. ఓసీ, బీసీలకు 35 మార్కులు, ఎస్సీ, ఎస్టీలకు 30 మార్కుల అర్హతతో, మెరిట్ ప్రకారం ప్రవేశించవచ్చు. ఏప్రిల్ 20 న ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని మునిస్వామి నాయక్ తెలిపారు.

మోడల్ స్కూళ్లలో ప్రవేశానికి ఏప్రిల్ 20న పరీక్ష

రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

రాష్ట్రంలోని మోడల్ స్కూల్లో ప్రవేశానికి రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ప్రకటించింది. ఏప్రిల్ 20న మోడల్ స్కూల్లో ప్రవేశానికి ఎంట్రన్స్ పరీక్ష జరుగుతుందని పాఠశాల విద్య డైరెక్టర్ విజయరామరాజు పేర్కొన్నారు. ఈనెల 25 నుంచి ఆన్లైన్లో దరఖాస్తులు నమోదు చేసుకోవచ్చు. ఆరో తరగతి ప్రవేశానికి ఈ నియామకాలు చేపడతారు. విద్యార్థులు దరఖాస్తు నమోదు చేసుకోందుకు చివరి గడువు మార్చి 31. ఏప్రిల్ 27న మెరిట్ లిస్ట్ ప్రకటిస్తారు. అదే రోజున ఎంపికైన విద్యార్థుల జాబితా కూడా ప్రకటిస్తారు. ఏప్రిల్ 30న విద్యార్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ జరుగుతుంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్లో పాఠశాల తరగతులు ప్రారంభించే తేదీ ప్రకటిస్తారు.

ఐదు రోజుల బ్యాంకింగ్ విధానం అమలు చేయాలని

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

ఐదు రోజుల బ్యాంకింగ్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని ప్రొద్దుటూరు బ్యాంక్ ఉద్యోగుల కోఆర్డినేషన్ కమిటీ ప్రెసిడెంట్ పవన్ కుమార్ కోరారు. శుక్రవారం ప్రొద్దుటూరు యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్స్ యూనియన్ ఆధ్వర్యంలో బ్యాంక్ ఆఫ్ బరోడా టిబి రోడ్డు వద్ద బ్యాంకు ఉద్యోగులు యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ కన్వీనర్ సంజీవ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంక్ ఉద్యోగుల కోఆర్డినేషన్ కమిటీ ప్రెసిడెంట్ పవన్ కుమార్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులలో ప్రత్యక్ష నియామకాలు చేపట్టాలని, ఐదు రోజుల బ్యాంకింగ్ వెంటనే అమలు చేయాలని, అవుట్సోర్సింగ్ నియామకాలను వెంటనే నిలిపివేయాలని, చాలా కాలంగా ఉన్న పెండింగ్ విష్ యు లను సాల్వ్ చేయాలని, బ్యాంకుల్లో పని ఒత్తిడికి సరిపోయే విధంగా ఉద్యోగ నియామకాలు చేపట్టాలని, వారానికి ఐదు రోజుల పని దినాలు వర్తింపచేయాలని, ఉద్యోగులకు పని ప్రదేశాలలో రక్షణ కల్పించాలని, అదేవిధంగా పబ్లిక్ సెక్టార్ బ్యాంకులను మరింత బలోపేతం చేయాలని కోరారు. మార్చి 3వ తేదీన పార్లమెంట్ ముందు ధర్నా మార్చి 24, 25 తేది లలో జరిగే దేశవ్యాప్త సమ్మెలో అన్ని బ్యాంకుల ఉద్యోగులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు బ్యాంక్ ఉద్యోగుల కోఆర్డినేషన్ కమిటీ సెక్రెటరీ సుధాకర్, ఇతర నాయకులు ప్రవీణ్, రాధమ్మ మరియు ప్రభుత్వ రంగ బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు.

వైసిపి నియోజకవర్గ యూత్ అధ్యక్షుడిగా రామ్‌లక్ష్మణ్‌రెడ్డి

పులివెందుల రూరల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :

వైఎస్ఆర్సీపీ పులివెందుల నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడిగా వి. రామ్‌లక్ష్మణ్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ఆయనకు వైసిపి అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. పులివెందుల మున్సిపాలిటీ 1వ వార్డ్ పెద్దరంగాపురం గ్రామానికి చెందిన వి. రామ్ లక్ష్మణ్ రెడ్డి సేవలకు గుర్తింపుగా వైసిపి అధిష్టానం నియోజకవర్గ యువత బాధ్యత కేటాయించడం పట్ల వైసిపి శ్రేణుల్లో హర్షం వ్యక్తమవుతుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధిష్ఠానం నమ్మకంతో నాకు అప్పగించిన యువత బాధ్యతలు నిక్కచ్చిగా నిర్వర్తిస్తానని నాకు ఈ పదవి బాధ్యతలు అప్పగించినందుకు మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి, ఎంపీ అవినాష్‌రెడ్డికి, వైఎస్ భాస్కర్ రెడ్డికి, వైఎస్ మనోహర్ రెడ్డికి ,వైఎస్ మదన్ మోహన్ రెడ్డికి, వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవిరెడ్డి శివ శంకర్ రెడ్డికి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ చిన్నప్పకు, ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

వేధింపులతో వ్యక్తి ఆత్మహత్య

మదనపల్లెక్రైమ్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త.

స్థానికుల వేధింపులు తాళలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం రాత్రి మదనపల్లె మండలంలో చోటు చేసుకుంది. సీఐ కథనం మేరకు వివరాలు ఎలా ఉన్నాయి. మదనపల్లి రూరల్ మండలం పోతబోలు పంచాయతీ సిద్ధమ్మగారిపల్లెకు చెందిన కృష్ణప్ప హసీనాబీ దంపతుల కుమారుడు బి గిరి(45) కూలి పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. గిరికి వివాహం కాకపోవడంతో కొంతకాలం తల్లితో కలిసి ఉపాధి నిమిత్తం బెంగళూరులో ఉండేవాడు. ఏడాది క్రితం తండ్రి మృతి చెందడంతో, స్వగ్రామం సిద్ధమ్మగారిపల్లెకు వచ్చి అప్పటినుంచి ఇక్కడే ఉంటున్నారు. ఇంటి విషయమై అదే గ్రామం చెందిన అనిల్‌తో తరచూ ఘర్షణ జరుగుతున్నాయి. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం అనిల్, అతని అనుచరులు గిరిని వేధింపులకు గురి చేయడంతో మనస్తాపం చెంది గురువారం రాత్రి ఇంట్లోనే ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు తాలూకా పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఆత్మహత్యకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ కళా వెంకటరమణ తెలిపారు.

రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమం

రైల్వే కోడూరు ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వ సమన్వయముతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయం ద్వారా రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమం జిల్లాలోని అన్ని రైతు సేవ కేంద్రాల పరిధిలో ఉన్న గ్రామాలలో నిర్వహిస్తున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి అన్నమయ్య జిల్లా సంచాలకులు చంద్రనాయక్ తెలియజేశారు. జిల్లా వ్యవసాయ అధికారి రైల్వేకోడూరు మండలంలోని రాఘవరాజపురం ఓబనపల్లి గ్రామాలలో నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెబ్ ల్యాండ్ పొలం ఉన్న ప్రతి రైతు తప్పనిసరిగా రైతు సేవా కేంద్రాలలో పనిచేస్తున్న గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ ఉద్యాన శాఖ సహాయకులను ఆధార్ కార్డు, ఆధార్ అనుసంధానమైన మొబైల్ నెంబరు, పట్టాదారు పాస్ పుస్తకంతో సంప్రదించి రైతు విశిష్ట సంఖ్యను పొందవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు వ్యవసాయ సహాయ సంచాలకులు కె కవిత, సహాయ వ్యవసాయ సంచాలకులు సుధాకర్, గ్రామ ఉద్యాన సహాయకులు లక్ష్మీనారాయణ, హరిబాబు, రైతులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలపై అవగాహన పోలీస్ కళా జాగృతి

మైదుకూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:

మున్సిపాలిటీలోని కడప రోడ్డు మేధా డిఫెన్స్ అకాడమీ ఆవరణంలో యువత మేలుకో మత్తు పదార్థాలపై జాగ్రత్తలు తీసుకోవలసిన వాటిపై అవగాహనా సదసులో పోలీస్ కళా జాగృతి బృందం కడప వారి చే ప్రోగ్రామ్ జరిగింది. ఈ కళా జాగృతిలో విద్యార్థులకు స్నేహితుల పట్ల ఎలా మెలగాలి సమాజంలో మత్తు పదార్థాలపై జాగ్రత్తలు తీసుకునే వాటిపై అవగాహన సదస్సును కల్పించారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు అర్బన్ సిఐ సయ్యద్ హాసం, సుబ్బారావు ఎస్సై, మేధా కాలేజీ, డిఫెన్స్ అకాడమీ ప్రిన్సిపాల్ చెన్నం శెట్టి నరసింహులు, కడప ఎస్ ఎఫ్ డి సిఐ వెంకటయ్య, ప్రొద్దుటూరు రమణారెడ్డి, జిల్లా కళాజాగృతి బృందం వారు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

ముద్దనూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:

మండలంలోని కమ్మవారిపల్లె గ్రామ సమీపమున శనివారం ఉదయం బైకు అదుపుతప్పి ప్రమాదం జరిగింది. వివరాల్లోకి వెళితే కొండాపురం మండలం బెంజి అనంతపురం గ్రామానికి చెందిన జగన్మోహన్ రెడ్డి వయసు 29 సంవత్సరాలు ద్విచక్ర వాహనంపై స్వగ్రామం వెళుతుండగా ఈ ప్రమాదం జరగడంతో స్థానికులు గమనించి 108 వాహనానికి సమాచారం ఇవ్వగా ఘటనా స్థలానికి సిబ్బంది చేరుకుని మహేష్,పైలెట్ సుబ్రహ్మణ్యం గాయపడిన వ్యక్తిని జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు వారికి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.

మహాసభను జయప్రదం చేయండి

మైదుకూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం(ఏఐకేఎస్),భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) రైతు సంఘం, ప్రజా సంఘాల నాయకులు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్, నియోజకవర్గ కార్యదర్శి శ్రీరాములు, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి ఆకుల వెంకట శివరాము, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు షావలి కలిసి మాట్లాడుతూ ఫిబ్రవరి 22,23 తేదీలలో కడప నగరంలో జరుగు ప్రాజెక్టుల రాయలసీమ, పశ్చిమ ప్రకాశం, ఉత్తర నెల్లూరు జిల్లాల ప్రాంతీయ మహాసభకు మైదుకూరు ప్రాంతం నుండి రైతులు, రైతాంగ శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పెద్ద పుల్లయ్య, జిల్లా సమితి సభ్యులు రామాంజనేయులు, ఏఐటీయూసీ నియోజకవర్గ నాయకులు బి. పీరయ్య,కౌలు రైతు సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు రామ్మూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు ఎన్. సుబ్బారెడ్డి,సిపిఐ నాయకులు డి.సుబ్బరాయుడు, రైతు సంఘం నాయకులు, రైతులు జె. చంద్ర ఓబులరెడ్డి,లక్ష్మయ్య,రామ్మోహన్,శ్రీధర్, నారాయణ, గంగయ్య యాదవ్, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మాతృబాష దినోత్సం వేడుకలు

ఒంటిమిట్ట పిబ్రవరి 21 ప్రభాతవార్త:

మండలంలోని కొత్తమాదవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ మాతృబాషా దినోత్సవ వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్దులకు ఆనేక పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రదానోపాధ్యాయరాలు నాగలక్ష్మి మాట్లాడుతూ బాషల యొక్కవిలువల గురించి బాషాను పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకతను గురించి ఎంతో చక్కగా తెలియజేశారు. జానపద గీతాలు నృత్యల ప్రదర్శన విద్యార్దులను చక్కగా ఆలంరించాయి. మండలంలోని 150మంది విద్యార్దులు 12 ఆంశాలలో 24 విబాగాల యందు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోపాఠశాల ఉపాధ్యాయులు ఇతర పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నరు.

అత్యాచారం చేసిన వారిని శిక్షించాలి

కడప కార్పొరేషన్ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:

బేడ బుడగ జంగం కులానికి చెందిన బాలికపై అత్యాచారం చేసి హత్య చేసిన వారిని చట్టపరంగా శిక్షించాలని బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు పస్తం అంజి కోరారు. కడపలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ కర్నాటకలోని యాదగిరి మండలం గురు మిట్టల్ గ్రామం ఇంద్రనగర్ కాలనీ నివాసులైన మైనర్ బాలిక సామమ్మ(15), శమమ్మ (20) లు ప్లాస్టిక్ కవర్లు బాటిల్లు ఏరుకుంటూ జీవించేవారని, వారిపై ఏడుగురు ఆరుగురు యువకులు అత్యాచారం చేసి హత్య చేయడం అమానవీయమన్నారు. వారి మృతదేహాలను కాలువలో పడేసి వెళ్లారన్నారన్నారు. ప్రభుత్వం దర్యాప్తు ముమ్మరం చేసి దుర్మార్గానికి పాల్పడిన వారిని పట్టుకొని శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో సి.వెంకటేష్, ఆంజనేయులు, పి.శ్రీను పాల్గొన్నారు.

ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

కడప కార్పొరేషన్ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:

విదేశీ దురాక్రమదారులు, దోపిడీదారులతో యుద్ధంలో ఓడిపోయి అందరూ చేతులెత్తేసిన వేళ శివాజీ మహారాజ్ మండే నిప్పు కణికలా దూసుకొచ్చాడని, మొగల్ రాజులతో ఎంతో వీరోచితంగా పోరాడారని శ్రీభారతీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ముక్కర నిర్మలాదేవి అన్నారు. శ్రీభారతి హైస్కూల్ నందు ఘనంగా శివాజీ 398 వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1674లో శివాజీకి చక్రవర్తిగా పట్టాభిషేకం జరిగిందన్నారు. పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు గంగరాజు మాట్లాడుతూ విద్యార్థులకు చత్రపతి శివాజీ పుట్టినప్పటి నుంచి వీర మరణం పొందే వరకు జరిగిన విషయాలు, సాధించిన విజయాలు విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డ్రైడేను అందరూ విధిగా పాటించాలి: సిపిఐ

పెనగలూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:

ప్రతి మాసంలో మూడవ శుక్రవారం రోజున అందరూ ఇంటి పరిసరాలను శుభ్రం చేసుకోవడమే కాకుండా మన చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రం చేసుకున్నట్లయితే ఏ వ్యాధులు మనకు దరిచేరమని మండల సిపిఐ కార్యదర్శి గానుగపెంట ఆదినారాయణ అన్నారు. శుక్రవారం ఆయన సిపిఐ నాయకులతో కలిసి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు ఈ సందర్భంగా ఆయన హాస్పిటల్ పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యర్థ పదార్థాలను ఎక్కడపడితే అక్కడ వేయడం వల్ల ప్రజలు అనేక జబ్బుల పాలవుతారన్నారు. ముఖ్యంగా హాస్పిటల్ పరిసర ప్రాంతాల్లో చెత్త వేయడం వల్ల హాస్పిటల్లో పనిచేస్తున్న డాక్టర్లకు మరియు స్టాఫ్‌కు మరియు రోగులకు చుట్టుపక్కల ఉన్న ప్రజలకు జబ్బులు వచ్చే అవకాశం ఉందని అన్నారు. అంతే కాకుండా ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో ఉన్న చెత్త చెదారం ను దూరంగా తీసుకెళ్లి వేయాలని ఎంపీడీవోకు తెలిపారు. మండలంలోని పారిశుధ్య కార్యకర్తలను ఉపయోగించుకొని పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల పరిధిలో చేస్తున్న పారిశుద్ధ కార్యకర్తలకు సకాలంలో జీతాలు ఇస్తూ పనులు చేయించుకోవాలని సక్రంగా పని చేసినప్పుడే ఇలాంటి చెత్త ఉండదని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐగా ఆవేదన వ్యర్థం చేస్తున్నాం ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి ఈరి లక్ష్మీనారాయణ. సిపిఐ కార్యవర్గ సభ్యులు. రేవూరి శంకరయ్య. డిహెచ్‌పిఎస్ మండల కార్యదర్శి పి శివశంకర్. తదితరులు పాల్గొన్నారు

బాల్య వివాహాలకుపై అవగాహన సదస్సు

పుల్లంపేట ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త)

పుల్లంపేట మండలం బావికాడపల్లి, అనంతసముద్రం, వత్తలూరు గ్రామపంచాయతీలలో శ్రీ శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అంగన్వాడి సెంటర్లలో తల్లి దండ్రులకు అవగాహన సదస్సును గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ మణమ్మ మాట్లాడుతూ బాల్య వివాహాలను చేయడం వలన జరిగే అనర్థాలను గురించి సవివరంగా వివరించారు. ఆడపిల్లలు చదివించాలని వారిని ఆర్థికంగా పరిపుష్టిగా ఉండేలా చేయాలని సూచించారు. ఆడపిల్లలైతే 18 సంవత్సరాలు పైబడి మగపిల్లలైతే 21 సంవత్సరాలు పైబడిన వారికి వివాహాలను చేయాలని ఆమె తెలియజేశారు. ఆ విధంగా కాకుండా తక్కువ వయసులో వివాహాలు చేస్తేచట్టరీత్యా నేరమని వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో మనమ్మతో పాటు ఆయా గ్రామ సచివాలయ మహిళా పోలీసులు, డిజిటల్ అసిస్టెంట్, టీచర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, ద్వాక్రామహిళలు, వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

ముద్దనూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:

పట్టణములోని నాలుగు రోడ్ల కూడలి నుంచి రైల్వే గేట్ సమీపం వరకు రోడ్డు విస్తరణ కోసం చెట్లను తొలగించే కార్యక్రమం శనివారం నాడు ముద్దనూరు పట్టణం అంతా ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ముద్దనూరు ట్రాన్స్కో ఏఈ రాజావర్మ తెలిపారు. పట్టణ ప్రజలు అంతరాయాన్ని గమనించి ప్రజలందరూ సహ కరించాల్సిందిగా వారు కోరారు.

గ్రావెల్ త్రవ్విన వారిపై చర్యలు తీసుకోవాలి

ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)

అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మాతృభాష గొప్పతనాన్ని గుర్తు చేస్తూ, భాషా సంస్కృతుల పరిరక్షణ ప్రాముఖ్యతను విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఉప కులపతి డా. ఇ. సాయిబాబారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాతృభాష అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ, తెలుగు భాష విశ్వ విఖ్యాతమైనదని, భారతదేశంలోనే కాకుండా విదేశాల్లో కూడా తెలుగు మాట్లాడే ప్రజలు ఉన్నారని, భాషా పరిరక్షణలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు విభజన సమయంలో తిరుమల ప్రాముఖ్యతపై చర్చ జరిగిందని ఆయన వివరించారు. అప్పటి చారిత్రక సందర్భాలను ప్రస్తావిస్తూ, శ్రీ వెంకటేశ్వర స్వామికి సంబంధించిన అనేక కీర్తనలు, శ్లోకాలు, అష్టకాలు తెలుగులోనే లభ్యమయ్యాయన్నారు. అన్నమాచార్య కీర్తనలు, తాళ్ళపాక వంశస్తులు రచించిన సాహిత్యం, తిరుమల కొండపై దేవాలయం నిర్మాణ చరిత్ర తెలుగు భాషతో ముడిపడినది అని పేర్కొన్నారు. ఈ కారణంగా తిరుమల ప్రాంతాన్ని ఆంధ్రప్రదేశ్‌లో కలిపినట్టు చారిత్రక ఆధారాలను ఆయన ప్రస్తావించారు. తెలుగు ఉపన్యాసకులు, వక్తృత్వ నాట్య పరిశోధకులు గంగసపల్లి వెంకటరమణ మాట్లాడుతూ తెలుగు భాష గొప్పతనాన్ని, మాతృభాష ప్రాముఖ్యతను వివరించారు. విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ డా. ఎన్. మల్లికార్జున రావు మాట్లాడుతూ మాతృభాష పరిరక్షణలో యువత పాత్ర చాలా ముఖ్యమన్నారు. యువతే భవిష్యత్తు అని, మాతృభాషను పరిరక్షించడం, ప్రచారం చేయడం వారి బాధ్యతగా భావించాలని సూచించారు. ఏఐటిఎస్ ప్రిన్సిపల్ డా. ఎస్.ఎం.వి. నారాయణ మాట్లాడుతూ అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఎలా ప్రారంభమైంది, దీని చారిత్రక నేపథ్యం ఏంటో వివరించారు. ఆయన తన ఉపన్యాసంలో 1952లో పాకిస్తాన్‌లో తూర్పు బంగాల్ ప్రజలు (ప్రస్తుతం బంగ్లాదేశ్) తమ మాతృభాష అయిన బెంగాలీ భాష కోసం పోరాడిన ఉద్యమం గురించి వివరిస్తూ, ఆ పోరాటం ఫలితంగా యునెస్కో 1999లో ఫిబ్రవరి 21న అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంగా ప్రకటించినట్లు తెలియజేశారు. అయితే, ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా భాషా పరిరక్షణ, భాషా వైవిధ్యాన్ని గౌరవించడం, భిన్న భాషల సంస్కృతులను ప్రోత్సహించడం ముఖ్యమైనదని వివరించారు. భాష మానవ నాగరికతకు ప్రాణాధారం, భాష లేకుండా సంస్కృతిని కాపాడడం అసాధ్యమన్నారు. ప్రతి ఒక్కరూ తమ మాతృభాషపై గౌరవం కలిగి, భవిష్యత్తు తరాలకు భాషను సమర్థవంతంగా అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సమన్వయకర్తలుగా స్టూడెంట్ అఫైర్స్ డీన్ డా. ఎం. సుబ్బా రావు, బీఈడీ ప్రిన్సిపల్ డా. బి. జయరామ్ రెడ్డి లు వ్యవహరించారు.

ఆర్టీసి ఖాళీ ఉద్యోగాల భర్తికి ప్రభుత్వం అనుమతివ్వాలి

ప్రభుత్వ సహాయంతో ఆర్టీసికి బస్సులు కొనుగోలు చేయాలి.. ఆర్టీసి ఇయు రాష్ట్రఅధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు

పీలేరు ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:

ప్రజా రవాణా సంస్థలో ఖాళీగా ఉన్న 12000 ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని ఏపీపీటీడీ ఇయు రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు తెలిపారు. శుక్రవారం పీలేరు రోడ్లు భవనాల అతిథి గృహంలో అన్నమయ్య జిల్లా ఇయు వర్కింగు ప్రెసిడెంట్ కెవి రమణ అధ్యక్షతన పీలేరు ఆర్టీసీ డిపో ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పలిశెట్టి దామోదరరావు ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ ఏపియస్ ఆర్టీసికి భవిష్యత్తులో కొత్తగా ప్రవేశపెట్టాలను కుంటున్న విద్యుత్ బస్సులను స్వాగతిస్తున్నామని, అయితే ఈ విధ్యుత్ బస్సులు ప్రైవేటు వ్యక్తుల ద్వారా కాకుండా ప్రభుత్వమే కొనుగోలు చేసి రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి, సంస్థను లాభాల బాట పట్టించాలని ఆయన అన్నారు. ఏపియస్ ఆర్టీసి కి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ గుర్తింపు ఉందని, ఇలాంటి సంస్థను పరిరక్షించు కోవాలన్న ఉద్దేశంతో ఉద్యోగ సంఘాలు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తే ప్రభుత్వ సహాయంతో పెరుగుతున్న జనాభాకి అనుగుణంగా బస్సులును పెంచి, ప్రజలకు మెరుగైన ప్రజా రవాణాని అందించాలన్న ధ్యేయంతో విలీనం కోరుకున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు విద్యుత్ బస్సులను ప్రవేశపెట్టాలని భవిష్యత్తులో మొత్తం 2030 నాటికి ఆర్టీసీలో అన్ని బస్సులను విద్యుత్ బస్సులుగా మార్చాలన్న లక్ష్యాలను ఏర్పరుచుకోవడం మంచి పరిణామమన్నారు. విద్యుత్ బస్సుల్లో పని చేసేందుకు ప్రస్తుతం ఉన్న సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని కోరారు. ఆర్టీసీలోని ఖాళీలను 12 ఏళ్లుగా కారుణ్య నియామకాలు ద్వారా తప్ప ఒక్క రెగ్యులర్ నియామకం కూడా ఏ కేటగిరీలోనూ చేయలేదని, ప్రస్తుతం ఉన్న ఖాళీలలో అర్హత గల ఉద్యోగులందరికీ పదోన్నతులు ఇచ్చి మిగిలిన వివిధ కేటగిరుల్లోని సుమారు 12,000కు పైబడి ఉన్న ఖాళీల్లో ప్రభుత్వం అనుమతి తీసుకుని రెగ్యులర్ ప్రాతిపదికన నియామకాలు జరిపి రాష్ట్రంలో ఈ కూటమి ప్రభుత్వం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో జోనల్ నాయకులు జి.యస్ మణ్యం, అన్నమయ్య జిల్లా ఇ.యు అధ్యక్షులు సి.ఆనందబాబు, జిల్లాకార్యదర్శి బి.సి.శేఖర్ తోపాటు డిపో అధ్యక్షులు ఏ.ఆర్.చంద్ర, డిపోకార్యదర్శి యస్ ఖాధర్ బాషా, సిసియస్ డెలిగేట్లు కె.వి.రమణ, బి.వేణు, జిల్లా కమిటీ సభ్యులు వి.సోభారాణి, యం. శ్రీనివాసులు, ప్రధీప్‌కూమార్ తధితరులతో పాటు సభ్యులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్రం నాయకులు

అన్నమయ్య జిల్లాలో భూకబ్జాలపై కొరడా..!

అధికారుల్లో అవినీతి.. కబ్జాదార్లకు పండుగైంది.. దీంతో యధేచ్ఛగా ప్రభుత్వ భూములు దశాబ్దాల నుండి కబ్జా అవ్వడమే కాకుండా ఇంటి ప్లాట్లయ్యాయి. కాల పరిస్థితులు మారాయి.. ఆ పార్టీ ఈ పార్టీ అని కాకుండా అన్నీ పార్టీల నేతల్లో నిజాయితీ కరవైంది.. తమవారి పట్ల చూసి చూడనట్టుండమని అధికారత్రయానికి ఆదేశాలు.. దీంతో చేష్టలడిగిన రెవిన్యూశాఖ.. ఇదే అదనుగా దశాబ్దాల నుండి పెరిగిపోతున్న భూకబ్జాలు.. డికెటిలు.. కొండలు.. గుట్టలు, స్మశానాలు కూడా వదలమంటున్న ఆక్రమణదారులు.. భూకబ్జాలపై జిల్లా అధికారులకు ఫిర్యాదులు.. జిల్లా వ్యాపితంగా భూ కబ్జాలు శృతి మించి రాగాన పడినట్టు వస్తున్న ఫిర్యాదులపై జిల్లా అధికారులు త్వరలో కొరడా జలిపించనున్నట్టు సమాచారం..

(అన్నమయ్య ప్రతినిధి - ప్రభాతవార్త)

అన్నమయ్య జిల్లా వ్యాపితంగా జరుగుతున్న భూ కబ్జాలపై జిల్లా రెవిన్యూ అధికారులు కొరడా జలిపించనున్నట్టు సమాచారం. భూ కబ్జాలపై వస్తున్న ఫిర్యాదులను నిశితంగా పరిశీలిస్తున్న జిల్లా అధికారత్రయం కలెక్టర్ ఆదేశాలతో ఇప్పటికే ఆక్రమణల తొలగింపుకు శ్రీకారం చుట్టింది. రానున్న రోజుల్లో కబ్జాలను రూపుమాపాలంటే కఠినంగా వ్యవహరించక తప్పదన్న నిర్ణయానికి జిల్లా రెవిన్యూ అధికారత్రయం వచ్చినట్టు తెలుస్తోంది. దశాబ్దాల నుండి కబ్జా లు జరుగుతున్నా ఇటీవల కాలంలో భూ కబ్జాలు పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ప్రభుత్వభూములను ఆక్రమించి ప్లాట్లు చేస్తున్న ఘనులు కూ డా జిలా వ్యాపితంగా ఉన్నారన్న ఆరోపణలున్నాయి. మొత్తానికి భూ కబ్జాలపై ప్రస్తుతం జిల్లా అధికారత్రయం సీరియస్‌గా ఉంది. ఇప్పటికే వస్తున్న ఫిర్యాదు లపై జిల్లాలో భూకబ్జాలపై చర్యలు తీసుకునే ందుకు సీరియస్‌గా పరిశీలన చేస్తున్నట్టు సమాచారం. తాజాగా జిల్లాలోని పీలేరు, రాజంపేట తదితర ప్రాంతాల్లో ఆక్రమణల తొలగింపుకు రెవిన్యూశాఖ శ్రీకారం చుట్టింది. రెవిన్యూ శాఖ లోని అవినీతి అధికారుల కారణంగా దశాబ్దాలుగా నిబంధనలకు విరుద్దంగా వేల ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించుకొని అనుభవిస్తు న్నట్టు కూడా ఫిర్యాదులున్నాయి. గతంలో కబ్జాలపై ఉమ్మడి కడప జిల్లాలో విశ్రాంత రెవిన్యూ అధికారులపై కూడా చర్యలు తీసుకునేందుకు వెనుకాడని పరిస్థితిని కబ్జాదార్లు తీసుకొచ్చారంటే ఏ స్థాయిలో కబ్జా బాగోతం ప్రభుత్వ భూములు. స్థలాల విషయంలో జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. రెవిన్యూ శాఖలో రికార్డుల తారుమారు వ్యవహారాలు కూడా జరిగినట్టు ఫిర్యాదు లున్నాయి. గతంలో రికార్డుల తారుమారు వ్యవహారంపై ఓ వివాదం రాజకీ యంగా కూడా చర్చనీయాంశమైంది. దశాబ్దాలుగా పరపతి కలిగిన వారికి భయపడి భూ ఆక్రమణలను చూసి చూడనట్టు వ్యవహరించిన రెవిన్యూ అధికా రులు భూ ఆక్రమణదారుల కారణంగా తాజాగా ఆక్రమణలపై వస్తున్న ఫిర్యా దులపై జిల్లా వ్యాపితంగా విచారణ జరిగితే బలిపశువులు అయ్యే అవకాశాలు కూడా లేకపోలేదు. పరపతి కలిగిన వారి అండదండలతో సాగుతున్న అక్రమా లపై చర్యలు తీసుకోలేని దుస్థితిలో జిల్లా వ్యాపితంగా అనేక మండలాల పరిధిలో రెవిన్యూ శాఖాధికారులు ఉన్నట్టు తెలుస్తోంది. భూ ఆక్రమాలపై కోర్టు మెట్లెక్కేందుకు కొంతమంది పూర్తిస్థాయి వివరాల సేకరణలో ఉన్నారు. వీరు కోర్టు మెట్లెక్కితే జిల్లాలోని రెవిన్యూ శాఖలో ఉద్యోగులు చాలామందిపై చర్యలు తీసుకునే పరిస్థితులు తప్పవు. డికెటిలు, గుట్టలు, కొండలు, స్మశానాలు కూడా భూ ఆక్రమణదారుల అవినీతి దాహంలో పడి గిలగిలలాడిపోయినట్టు సమాచారం. దశాబ్దాల నుండి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవినీతి కారణంగా చట్టంలోని లొసుగులను ఆధారం చేసుకొని ఆక్రమణదారులు లబ్దిపొందుతూ వస్తున్నారు. తాజాగా జిల్లాలోని పలు రెవిన్యూ డివిజన్‌లకు ఆర్డీఓ స్థాయి అధికారులు కాకుండా ఐఎఎస్ స్థాయి అధికార్లను నియమించడం వల్ల కొంతవరకు భూ ఆక్రమణలకు బ్రేక్ పడింది. లేకుంటే భూ ఆక్రమణదారులు దశాబ్దాల తరబడి ఏ మాత్రం జంకు బొంకు లేకుండా సాగిస్తున్న కబ్జాలు చాలావరకు రెవిన్యూ శాఖాధికారులకు తెలుస్తున్నా వారి పరపతికి భయపడడం, ముడుపులకు లొంగి ఏ మాత్రం చర్యలు తీసుకోని పరిస్థితులుండేవి. పేదలకు దక్కాల్సిన ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతుండడం వల్ల ప్రభుత్వం పేదలకు ఇంటి పట్టాలు పంపిణీ చేయాలంటే ప్రైవేట్ వ్యక్తుల వద్ద నుండి కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఉంది. జిల్లాలో భూ ఆక్రమణదారుల ఆగడాలు తగ్గాలంటే పూర్తిస్థాయి విచారణ జరగాల్సి ఉంది. పూర్తిస్థాయి విచారణ జరిగితే రెవిన్యూ శాఖలో ఉన్న చాలామంది హస్తం బయటకు వస్తుంది. ఏ మాత్రం జంకు బొంకు లేకుండా ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా లే అవు ట్‌లు వేసి మరీ జరుగుతున్న విక్రయాలపై కూడా పూర్తిస్థాయి విచారణకు జిల్లా అధికార యంత్రాంగం ఆదేశాలు జారీచేస్తే జరుగుతున్న అన్ని అక్రమాలు వెలు గుచూస్తాయి. తద్వారా ప్రభుత్వ భూములను కాపాడుకొనేందుకు వీలవుతుం ది. ఇప్పటికైనా జిల్లాలో రెవిన్యూ అధికారులు పరపతికి భయపడడం మానకుంటే సమీప భవిష్యత్తులోనే

ఘనంగా ఎమ్మెల్సీ డీసీ గోవింద రెడ్డి పుట్టిన రోజు వేడుకలు

బద్వేలు ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : :

వైసీపీ ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పుట్టినరోజు వేడుకలను శుక్రవారం పట్టణంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సుధ చేతుల మీదుగా కేక్ కట్ చేశారు. ఆనంతరం ఆమె మాట్లాడుతు అజాతశత్రువుగా అందరిచే కొనియాడబడుతున్న ఎమ్మెల్సీ గోవిందరెడ్డి నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, మాజీ కూడా చైర్మన్ గురు మోహన్, మాజీ స్టేట్ డైరెక్టర్ సుందర రామ్ రెడ్డి, కన్వీనర్ యధ్దారెడ్డి తొ పాటు పలువురు మాట్లాడుతూ బద్వేల్ ప్రాంతంలో సుమారు 20 సంవత్సరాలు పైగా బద్వేల్ నియోజకవర్గంలో నిరంతరాయంగా ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజలకు అండగా ఉంటూ ఏ సమస్య వచ్చిన వారి వారి సమస్యల పరిష్కారంలో ఎనలేని కృషి చేస్తూ పలువురు ప్రజల ఆధార అభిమానాలు పొందిన ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని వారికి కలియుగ వైకుంఠదేవుడైన శ్రీ వెంకటేశ్వర స్వామి అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని పలువురు ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు ఘనంగా నిర్వహించారు, అనంతరం డీసీ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని వైఎస్ఆర్సిపి యువ నాయకులు దేవసాని ఆదిత్య రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు,అనంతరం ఆదిత్య రెడ్డి మరియు నియోజకవర్గ సమన్వయకర్త కల్లూరు రమణారెడ్డి తో పాటు పలువురు రక్తదానం శిబిరాన్ని ద్వారా పలువురు రక్తదానం చేపట్టారు, ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి జన్మదినోత్సవం పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని డిసి యువసేన చాపాటి సాయి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయమన్నారు, ప్రతిరోజు నిత్యం జరిగే రోడ్డు ప్రమాదాల్లో అనేకమంది రక్తం దొరక్క ఇబ్బంది పడుతున్నటువంటి ఈ ఇటువంటి తరుణంలో రక్తదానం ద్వారా ఆపదలో ఉన్నవారికి రక్తదానం అందుబాటులో ఉంచే విధంగా రక్తదానం చేపట్టడం పట్ల పలువురు యువకులను ఆదిత్య రెడ్డి అభినందించారు,ఈ కార్యక్రమంలో యోగివేమన యూనివర్సిటీ ఈసీ మెంబర్ కొండపల్లి చిన్న సుబ్బారావు, స్వచ్ఛందర స్టేట్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ గాజులపల్లె కేశవరెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు గానుగపెంట రమేష్ బాబు, బోదపాడు రామసుబ్బారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు సాయి కృష్ణ,గోపాలస్వామి, మున్సిపాలిటీ వైసీపీ నాయకులు బంగారు శీనయ్య, సరిటాలా మోలాలి, షఫీ, మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, మునగా పద్మనాభయ్య, పంగా చెన్న కృష్ణారెడ్డి క్లాస్ వన్ కాంట్రాక్టర్ తమ్మిశెట్టి వెంకటసుబ్బయ్య, సునీల్, కౌన్సిలర్ చెవుల వెంకటేశ్వర్లు, కె,వి సుబ్బారావు, ఎస్వి సుబ్బారావు, అనిల్ కుమార్ రాజు బిజ్జం రమణ, తోట నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాతృబాషా దినోత్సవం

సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

మదనపల్లె, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలన బాలికల ప్రిన్సిపాల్ గోపతి బాలక్రిష్ణమూర్తి ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కన్నతల్లిని మించిన దైవం లేదన్నారు. ప్రతి ఒక్కరూ తెలుగువాడిగా పుట్టినందుకు గర్వపడాలన్నారు. తెలుగుబాషా పరిరక్షణ సమితి అధ్యక్షులు డాక్టర్ తాళంపాడు సాయిశంకర్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగుబాష విశిష్టతను కొనియాడారు. పద్యవిద్యకు పట్టుకొమ్మ అవధాన విద్యకు అలవాలం తెలుగుబాష అన్నారు. చందస్సు ఏ భాషలో కూడా లేవని ప్రపంచంలోనే ఏకైక గుండ్రకత్తు కలిగిన భాష తెలుగుబాష అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి ఎస్.రెడ్డప్పరెడ్డి, సీనియర్ అధ్యాపకులు శివపార్వతి, శ్రీదేవి, మాలతి, రమణ, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ సమస్యలపై ఎమ్మెల్యేకు వినతిపత్రం

వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

మదనపల్లె, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :

పట్టణంలోని అగ్రిగోల్డ్ అండ్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే షాజహాన్‌బాషాకు అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించాలని వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే నివాసంలో శుక్రవారం అగ్రిగోల్డ్ కస్టమర్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు క్రిష్ణప్ప, సిద్దారెడ్డి, ఏఐయుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సాంబశివలు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ కంపెనీ ఆర్థిక మోసాలకు బలైలక్షలాదిమంది కస్టమర్లకు ఏజెంట్లకు సత్వర న్యాయం చేకూర్చుటకు సంతకాల సేకరణచేసి ముఖ్యమంత్రికి సమర్పించాలని ఎమ్మెల్యేకు అందజేశారు. నియోజకవర్గంలోని బాధితులకోసం అసెంబ్లీలో ప్రస్తావించి ప్రజలకు న్యాయం చేకూర్చాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు జీవి.వెంకటరమణారెడ్డి, మోహన్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లాన ప్రధాన కార్యదర్శి వఝ్రి సురేష్‌కుమార్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

జేఎన్‌టియు వీసిని సన్మానించిన జీవిఐసి ఛైర్మెన్

ఈసిని అభినందిస్తున్న దృశ్యం

కురబలకోట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :

అనంతపురం జేఎన్‌టియు వీసి సుధర్శన్‌రావును గోల్డన్‌వ్యాలీ ఇంజనీరింగ్ కాలేజ్ ఛైర్మెన్ ఎన్‌వి.రమణారెడ్డి సన్మానించారు. సుదర్శన్‌రావు జేఎన్‌టియు వీసిగా పదవీబాధ్యతలు చేపట్టారు. ఆయనను మర్యాదపూర్వకంగా కలసి ఎన్‌వి.రమణారెడ్డి అభినందనలు తెలిపారు. వీసి ప్రస్తుతం నంద్యాల జిల్లా ఆళ్ళగడ్డలో స్వస్థలం ముంబైలోని ఐఐటిలో పిహెచ్‌డి చేశారు. 39ఏళ్ళుగా బోధన నిర్వహించారు. నిర్మాణ రంగంలో ఉపయోగించే కాంక్రీట్‌లో బ్యాక్టీరియాను కలపడం వల్ల లీక్‌లను అరికట్టవచ్చునని నిర్వహించిన ప్రయోగానికి పేటెంట్, మరో రెండు పెటెంట్‌లు లభించాయి,. యూకేలోని కేంబ్రిడ్జి ప్రెస్‌నుంచి 2008లో ఇంటర్‌నేషనల్ ఇంజనీర్ ఆఫ్‌ది ఇయర్, 2015లో సర్దార్ పటేల్ లైఫ్‌టైమ్ అచ్యూవ్‌మెంటు, 2016లో గ్లోబుల్‌టీచర్, రోల్‌మోడల్ అవార్డును ఆయనకు లభించాయి.

విశ్వంలో సిఎస్‌సి అసోసియేషన్ ప్రారంభం

సమావేశంలో ప్రసంగిస్తున్న కలికిరి జేఎన్‌టియు ప్రొఫెసర్

కురబలకోట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :

అంగళ్ళు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం సిఎస్‌సి అసోసియేషన్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథి కలికిరి జేఎన్‌టియు సిఎస్‌సి హెచ్‌ఓడి ప్రొఫెసర్ షేక్ నజీరా మాట్లాడుతూ సిఎస్‌సి విభాగంలో క్లౌడ్, అర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌పై విద్యార్థులకు అవగాహనకల్పించారు. జియో కంపెనీ ప్రతినిధి సిద్దేశ్వర్ మాట్లాడుతూ అర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌చే ఉద్యోగాలు ఏ విధంగా సంపాదించాలో వివరించారు. సిఎస్‌సి హెచ్‌ఓడి వసంత సెల్వకుమార్ మాట్లాడుతూ అసోసియేషన్‌నందు విద్యార్థులను అభివృద్ధి చేయడానికి వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ రమణారెడ్డి మాట్లాడుతూ సిఎస్‌సి విద్యార్థులకు అధ్యాపకులు అసోసియేషన్ ప్రారంభించినందుకు అభినందనలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు నిత్యం నిర్వహించేలా అందరిని సమన్వయం చేసుకొంటూ నూతన టెక్నాలజీలు నైపుణ్యాలు సాధించాలని కళాశాల ఛైర్మెన్ ఎం.ప్రభాకర్‌రెడ్డి ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ

బద్వేలు, ఫిబ్రవరి 21 , ప్రభాతవార్త

పునాది విద్యను బలోపేతం చేసి తద్వారా విద్యార్థుల విద్యను మెరుగుపరిచేందుకు అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని ఐసిడిఎస్ బద్వేల్ డివిజన్ సిడిపిఓ శ్రీదేవి అన్నారు. బద్వేల్ మండలం అంగన్వాడీ కార్యకర్తలకు జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల నందు జరుగుతున్న ఆరు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈ శిక్షణ కార్యక్రమం మొత్తం 120 రోజులు ఉంటుందని, ఈ సంవత్సరానికి సంబంధించి ఆరు రోజులు ప్రత్యక్షంగా మిగతా శిక్షణ ఆన్లైన్ పద్ధతి ద్వారా జరుగుతుందని కోర్సు డైరెక్టర్ గా వ్యవహరిస్తున్న గోపురం ఎంఈఓ చెన్నయ్య పేర్కొన్నారు .ప్రత్యక్ష శిక్షణ ద్వారా అంగన్వాడీ కార్యకర్తలు వారి విద్యా పాఠ్యాంశాలు అమలు చేయడంలో తగిన సామర్థం పెంచుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని సమగ్ర శిక్ష అభియాన్ మరియు ప్రథం అనే స్వచ్ఛంద సంస్థ కలసి నిర్వహిస్తున్నాయని డిఆర్పి కూరాకు రవింద్ర అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్పిలు ఆనంద్, రహమతుల్లా , మరియు ఐసిడిఎస్ సూపర్వైజర్లు సుబ్బలక్ష్మి, అరుణ, సువర్ణ పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థిలో పోటీ తత్వం అలవరచుకోవాలి

వేంపల్లి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :

ప్రతి విద్యార్థిలో పోటీతత్వం కలిగి ఉండాలని, ఇంటర్మీడియట్ జిల్లా వొకేషనల్ విద్యాశాఖ అధికారి వెంకట సుబ్బయ్య పేర్కొన్నారు. వేముల లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రామ సుబ్బయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కళాశాల వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిదిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వేముల ఎస్సై ప్రవీణ్ కుమార్, చక్రాయపేట జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రంతు బాష, వేముల ఎంఈవో 2 రఫిక్, వేముల, కొత్తపల్లి జడ్పీ పాటశాలల ప్రదానోపాధ్యాయులు ప్రసంగించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమ శిక్షణతో విద్యను అందుకోవాలని తెలిపారు. అలాగే రాబోయే పబ్లిక్ పరీక్షలకు ప్రతి విద్యార్థి ఇష్టపడి చదివి మంచి మార్కులు సాదించాలని తెలిపారు. చెడు అలవాట్లు కాకుండా మంచి అలవాట్లు నేర్చుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. కళాశాల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రిన్సిపాల్ రామసుబ్బయ్య, సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం హాజరైన వారికి ప్రిన్సిపాల్, సిబ్బంది ఘనంగా సన్మానించారు. కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రవి, శ్రీను, బాలయ్య, సుబ్బారాయుడు, భాస్కర, అంజాద్ అలీ, కిరణ్మయి, జగన్, వీరపుల్లయ్య, బాబి, బోధనేతర సిబ్బంది నాగమ్మ, విజయ్, చిన్ని, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

25 నుండి మహాశివరాత్రి కళ్యాణ మహోత్సవాలు

బ్రహ్మంగారిమఠం ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :

జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాములవారి దేవస్థానంలో మహాశివరాత్రి కళ్యాణ మహోత్సవాలు ఈ నెల 25 వ తేదీ నుండి మార్చి 1 వ తేదీ వరకు అంగరంగ వైభవంగా జరుపుతున్నట్లు దేవస్థాన ఫిట్ పర్సన్ శంకర్ బాలాజి తెలిపారు. ఈ సందర్భముగ